

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 26 | జూన్ | 2025 | పేజీలు : 20


## చెరువులలో జెసిబి లతో అక్రమ తవ్వకాలు

ప్రమాదకరంగా మారుతున్న చెరువులు

ఓవైపు ఉపాధి పనులు... మరోవైపు అక్రమ తవ్వకాలు

పట్టించుకోని సంబంధిత అధికారులు

2 లో



## జర్నలిస్టు శ్రీకాంత్ రెడ్డిపై దాడిని ఖండించిన మంత్రి సీతక్క

2 లో







# స్థానికంపై కన్నేసిన కాంగ్రెస్

క్లీన్ స్వీప్ లక్ష్యంగా పని చేయాలని మంత్రులకు, ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం

అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలని సూచన

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూన్ 25, మేజర్ న్యూస్..

స్థానిక సంస్థల ఎన్నికలకు అధికార కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతున్నది. వచ్చే నెలలోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉందని మంత్రులు ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే సంకేతాలు ఇచ్చారని, పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసేలా కష్టపడి పని చేయాలని నేతలకు మిగతా 2లో..



2 లో

## వైభవంగా శ్రీ సోమేశ్వర ఆలయంలో ఆరుద్రోత్సవం

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

మృతిలోను వీడని స్నేహబంధం



2 లో

## సింగరేణి రామప్ప కాలనీలో ఏసిబి అధికారుల సోదాలు

వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ రమేష్



2 లో

## ద్విచక్ర వాహనదారులు జర జాగ్రత్త

రైల్వే అండర్ బ్రిడ్జి నుండి వెళ్లొద్దు

సాహసం చేశారా.. బయటకు రావడం కష్టం



2 లో

## ద్విచక్ర వాహనదారులు జర జాగ్రత్త



కేసముద్రం, 25 ( మేజర్ న్యూస్ సూర్య) : ద్విచక్ర వాహనదారులు జర జాగ్రత్త... రైల్వే అండర్ బ్రిడ్జి పూర్తిగా బురదమయం కావడంతో పాటు గుంటలు పడి నీరు నిల్వ ఉండడంతో ద్విచక్ర వాహనదారులు వెళ్లడానికి చాలా కష్టంగా ఉంది. మాకు ఏమీ కాదులే.. అని సాహసం చేసి వెళ్లే ప్రయత్నం చేస్తే బ్రిడ్జి కింద ఉన్న పెద్ద బురదగుంటలో ఇరుక్కుపోయే ప్రమాదం ఉంది. బుధవారం ఉదయం కొంతమంది వ్యక్తులు ద్విచక్ర వాహనంపై రైల్వే అండర్ బ్రిడ్జి నుండి వెళ్లేందుకు ప్రయత్నించగా వారి ద్విచక్ర వాహనాలు బురదగుంటలో ఇరుక్కుపోయాయి. వాహనాలను బయటికి తీయడానికి వారు తీవ్ర ఇబ్బందులు పడుతుండ గా గుర్తించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చెడుపల్లి ఎలేందర్, ఆన్లైన్ సెంటర్ నిర్వహకులు కాసు సాయిచరణ్ లు అక్కడికి చేరుకొని శ్రమించి ద్విచక్ర వాహనాన్ని బయటకు తీశారు. కాగా వెంటనే స్పందించి మోకాలు లోతుకు పైగా లోతుగా ఉన్న బురదగుంటలో ఇరుక్కుపోయిన ద్విచక్ర వాహనాలను బయటకు తీసిన చెడుపల్లి ఎలేందర్, కాసు సాయి చరణ్ లకు వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టు శ్రీకాంత్ రెడ్డిపై దాడిని ఖండించిన మంత్రి సీతక్క

ములుగు రూరల్, జూన్ 25 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా తాడ్వాయి మండల విలేకరి శ్రీకాంత్ రెడ్డిపై జరిగిన దాడిని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఒక ప్రకటనలో ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు స్థానం లేదని ఆమె స్పష్టం చేశారు. ఘటన గురించి సమాచారం అందిన వెంటనే జిల్లా పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడిన మంత్రి, పూర్తి స్థాయిలో విచారణ జరిపి దాడికి గల కారణాలను గుర్తించి బాధ్యులను శిక్షించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతఅని, విలేకరుల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. బాధిత విలేకరికి అన్ని విధాలుగా సహాయం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని మంత్రి సీతక్క ఆదేశించారు.

## వైభవంగా శ్రీ సోమేశ్వర ఆలయంలో ఆరుద్రోత్సవం

పాలకుర్తి జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య): శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని ''ఆరుద్రోత్సవం' కార్యక్రమం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. బుధవారం రాత్రి 9 గంటల వరకు వైభవంగా నిర్వహించారు. పంచ హారతులు కుంభహారతి నక్షత్ర హారతి నాగ హారతి ఈ విధంగా విశేష హారతులతో గర్భాలయ దీపోత్సవంలో నిర్వహించారు.ఈ ఆరుద్రోత్సవం కార్యక్రమం భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్ డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ,దేవగిరి అనిల్ కుమార్,మత్తగజం నాగరాజు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సింగరేణి రామప్ప కాలనీలో ఏసిబి అధికారుల సోదాలు



గణపురం, జూన్ 25 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ శివారు రామప్ప కాలనీలో బుధవారం సింగరేణి కేటీకే వన్ జనరల్ మజ్దూర్ కార్మికుడు సాదర్ల ప్రశాంత్ ఇంటిలో ఖమ్మం ఏసీబీ డి.ఎస్.పి రమేష్ ఆధ్వర్యంలో సింగరేణి విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఖమ్మం డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం సింగరేణి మెయిన్ వర్క్ షాప్ లో పనిచేస్తున్న అన్నబోయిన రాజేశ్వరరావు సింగరేణిలోని మెడికల్ అన్ ఫిట్ ,ట్రాన్స్ఫర్ లలో భారీగా డబ్బులు వసూలు చేశారని బాధితులు ఫిర్యాదు చేయగా అన్నబోయిన రాజేశ్వరరావు ను కొత్తగూడెంలో అదుపులోకి తీసుకుని జైలుకు పంపించామని,కొత్తగూడెం కు చెందిన సింగరేణి మహిళా ఉద్యోగి కడాలి చైతన్య ను కూడా అదుపులోకి తీసుకున్నామని,సుమారు 60 లక్షల డీల్ జరిగిందని,సింగరేణి వ్యాప్తంగా రాజేశ్వర్ రావుకు సహకరించిన అధికారులను కార్మికులను పట్టుకునే ప్రయత్నంలో భాగంగా ఈరోజు భూపాలపల్లి సింగరేణి కార్మికుడు ప్రశాంత్ నుఅదుపులోకి తీసుకుని విచారిస్తుమన్నారు. రామప్ప కాలనీలో ఏసీబీ సోదాలు జరుగుతుండడం కలకలం రేపింది.

# స్థానికంపై కన్నేసిన కాంగ్రెస్



మొదటి పేజీ తరువాయి..

దిశా నిర్దేశం చేశారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్నికలు ఏడాదిన్నర ప్రభుత్వ పని తీరుకు పరీక్ష లాంటివని,ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యంగా వ్యవ రించవద్దని చెప్పినట్లు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల బాధ్యత మంత్రులదేనని స్పష్టం చేసినట్లు సమాచారం. పార్టీ కమిటీల్లో ఉన్న నాయకులు గ్రౌండ్ లెవల్ లో పని చేయాలన్నారు. కార్యకర్తలను నారాజ్ చేయవద్దన్నారు. క్యాడర్ సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేంచినట్లు సమాచారం. దీంతో ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా నియోజకవర్గాల బాట పట్టారని పార్టీ నేతలు వ్యాఖ్యాని స్తున్నారు. స్థానిక ఎన్నికల టాస్క్ ను మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం రేవంత్ రెడ్డి అప్పగించనున్నట్లు సమాచారం. 100 శాతం కొట్టి తీరాలని, క్లీన్ స్వీప్ చేయాలని అన్నట్లు తెలిసింది. జిల్లా మంత్రులు, ఇన్ చార్జ్ మంత్రులతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను గడప గడప కు చేర్చాలని, జడ్పిటిసి, ఎంపిటిసి , సర్పంచ్, కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు దాకా పార్టీ అభ్యర్థుల ఎంపిక విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, గెలుపు గుర్రాలను బరిలోకి దింపాలని, పార్టీ కోసం ముందు నుంచి పని చేసినోళ్లకు ప్రాధాన్యం ఇవ్వాలని, రెబల్స్ అనే మాట రాకుండా అప్రమత్తంగా ఉంటేనే వందకు వంద శాతం క్లీన్ స్వీప్ చేయగలం అని, ప్రతి నియోజకవర్గంలో స్థానిక సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పినట్లు సమాచా రం. పార్టీ అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలను రూపొందించేందుకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని చెప్పినట్లు తెలిసింది. పార్టీ కమిటీలో ఉన్న నాయకులు గ్రౌండ్ లెవల్ లో పని చేయాలని ఆదేశించారు. పని చేస్తేనే పదవులు వస్తాయని , పదవులు పొందిన వారు పని చేయకుంటే వారికి డిమోషన్ ఇస్తామని చెప్పినట్లు పార్టీ నేతలు వ్యాఖ్యనిస్తున్నారు.



## చెరువులలో జెసిబిలతో అక్రమ తవ్వకాలు

నడికూడ, జూన్ 25,మేజర్ న్యూస్: నడికూడ మండల పరిధిలోని చెరువులలో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. మట్టి తవ్వకాలతో బొందలుగా ఏర్పడి అవి వర్షాకాలంలో ప్రమాదకరంగా మారుతున్నాయి. గతంలో మండల పరిధిలోని గ్రామాల చెరువులలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ఇటీవల కాలంలో మండలంలోని రాయపర్తి గ్రామంలోని చెరువులో ఇలాంటి బొందలో పడి ఒక చిన్నారి చనిపోగా మరొక చిన్నారి ఆ ప్రమాదం నుండి బయటపడినాడు. ఆ చిన్నారులను కాపాడేందుకు అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అదే ప్రమాదంలో చనిపోవడం తెలిసిందే. అయినప్పటికీ అధికారులు మండలంలోని గ్రామాలలో చెరువుల వద్ద హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.ఓవైపు ఉపాధి పనులు జరుగుతుండగా మరోవైపు యంత్రాలతో పగలు రాత్రి వేళల్లో అక్రమార్కులు మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్టు వివరిస్తున్నారని ఆరోపణలు మండలంలో వినబడుతున్నాయి. కొన్ని ఏళ్లుగా ఈ అక్రమ తవ్వకాలు జరుగుతున్న ఇప్పటివరకు అక్రమ రవాణా చేసిన వాహనాలు పట్టుకొని సీజ్ చేసిన దాఖలాలు ఇప్పటివరకు లేవని అధికారులే అక్రమార్కులకు అండగా నిలబడి తండా కొనసాగిస్తున్నారని విమర్శలు ప్రజల్లో వినబడుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల్లో నిరుపేద నిరుపేదలకు పనులు కల్పించేందుకు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించి చెరువులలో వ్యవసాయ కూలీలకు పనులు కల్పిస్తూ చేస్తుండగా మరోవైపు అక్రమార్కులు అదే చెరువులో పూర్తిగా మట్టిని తీయడం, ఆ మట్టిని ఇతర ప్రాంతాలకు అభివృద్ధి పనుల నేపంతో తరలించడం జరుగుతున్నట్టు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

### మృతిలోను వీడని స్నేహబంధం







చిట్యాల, జూన్ 25 మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులు ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన హృదయ విశాదకర ఘటన బుధవారం మండలం కేంద్ర శివారు ఏలేటి రామయ్య పల్లె వద్ద జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన సకినాల రవి చిన్న కొడుకు కుమారస్వామి (20), నవాబుపేట గ్రామానికి చెందిన మహమ్మద్ అకీమ్ (18) ఇద్దరు స్నేహితులు ద్విచక్ర వాహనంపై నవాబుపేట నుంచి ఇద్దరూ చిట్యాలకు వస్తుండగా చిట్యాల నుంచి జమ్మికుంటకు వెళ్తున్న డీసీఎం వాహనం ఏలేటి రామయ్య పల్లి వద్దకు రాగానే ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద సమాచారం తెలియగానే స్థానిక రెండవ ఎస్సై ఈశ్వరయ్య సిబ్బందితో వెళ్లి మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందడంతో రెండు కుటుంబాలలో విషాద చాయలు నెలకొన్నాయి. మరణంలోనూ రెండు మతాలకు చెందిన యువకులు మృతి చెందడం అక్కడికి వచ్చిన వారిని కంట కన్నీరు పెట్టించింది. పోస్టుమార్టం నిమిత్తం ఇద్దరి మృతదేహాలను ఆస్పత్రి మార్చూరిలో భద్రపరిచారు.



# కబ్జాదారుల నుండి నా భూమిని రక్షించండి

**బాధితుడు గౌరీ సతీష్**

**అసైన్డ్ భూములను ఆక్రమించి,**

**డిబిఎం 60 కాల్వ గట్టు ధ్వంసం చేసిన తీరు**

తొర్రూర్ జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్ మండలం అరిపిరాల మెయిన్ రహదారి, కోటిలింగాల దేవాలయం, పక్కన డిబిఎమ్ 60, సాగునీటి



పెద్ద కాలువను, హిటాచి తో, కూల్చి అక్రమంగా రెండెకరాల 34 గుంటలు భూమిని, అరిపిరాల గ్రామానికి చెందిన, వల్లపు మల్లయ్య, ఊడుగుల శీను గుండాల యాకయ్య అను వ్యక్తులు, తన భూమిని కబ్జా చేశారని, చర్లపాలెం గ్రామ నివాసి, గౌరీ సతీష్, ఆవేదన వ్యక్తం చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం, అరిపిరాల సరిహద్దు డిబిఎం60 పెద్ద కాలువ కుడి భాగం కింది భాగంలో ప్రభుత్వ అసైన్డ్ భూమిగా, సుమారు 18 ఎకరాలు, కలిగి ఉన్నదని, ఆ భూమిలో మా తాతల తండ్రుల నాటి నుండి, లావణి పట్టా కింద, సర్వే నెంబర్ 835, కింద తన తాత పేరు మీద మూడు ఎకరాలు ఉండగా కెనాల్ కాల్వ పోవడం మూలంగా 2.34 గుంటల భూమి తన తాత పేరు పై ఉందని, వారు తెలిపారు. తాత నుండి మా తండ్రికి అనంతరం నా పేరు పై వారసత్వంగా రావలసిన భూమిని, ఇటీవల కాలంలో అరిపిరాల గ్రామానికి చెందిన వల్లపు మల్లయ్య ఉడుగుల శ్రీను, గుండాల యాకయ్య, అనే వ్యక్తులు, దౌర్జన్యంగా కబ్జా చేసి, రాతి స్తంభాలతో, ఫెన్సింగ్ నాటి తనను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని సతీష్ మీడియా ముందు తన ఆవేదన వ్యక్తం చేశారు. నా భూమి కబ్జా కు గురి కావడంతో తొర్రూర్ రెవిన్యూ కార్యాలయంలో, గత వారం ఫిర్యాదు చేశానని, అయినా కూడా, హిటాచి, వాహనంతో, భూమిని పూర్తిగా చదును చేసి, డిబిఎం 60 కాల్వను, ధ్వంసం చేసి దారి నిర్మాణం చేసుకొని, వారి ఇష్ట రాజ్యంగా వ్యవహరించారని, ఆయన కన్నీరు మున్నీరయ్యారు. బుధవారం రెవిన్యూ అధికారులను, కలువగా, విచారణ నిమిత్తం ఆర్ ఐ నీ ఫీల్ ఎంక్వయిరీ కి పంపడం జరిగిందని, ఆయన పేర్కొన్నారు. కొండ బత్తుల రామకృష్ణ, అనే



వ్యక్తి, అదే భూమి కింది భాగంలో, తన పట్టా భూమి ఉందని, ఆ భూమిలోకి వ్యవసాయం చేసుకోవడానికి వెళ్లే దారిని కూడా, కబ్జా చేసి, తనను కూడా వేధిస్తున్నారని, ఈ కబ్జాదారుల నుండి, మాకు ప్రాణ భయం ఉందని, ఆయన తెలిపారు.అనంతరం ఈ అంశంపై తహశీల్దార్ పూర్తి విచారణ చేపట్టి, ఇరుపక్షాలకు నోటీసులు జారీ చేసి, భూమికి సంబంధించిన ఆధారాలను సేకరించి, ఆధారాల ప్రకారం తనకు న్యాయం చేకూరుస్తానని హామీ ఇవ్వడం జరిగిందని సతీష్ తెలిపారు.







## ప్రజల ప్రాణాలు కాపాడేందుకే ప్రత్యేక డ్రైవ్

**హెల్మెట్ లేకపోవడం వల్లే ఎక్కువ ప్రమాదాలు**

**రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే తమ లక్ష్యం**

**జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ వెల్లడి**

**స్పెషల్ డ్రైవ్ లో నాలుగు రోజులలో 3,12,855 జరిమానా**



ములుగు, సూర్యప్రతినిధి జులై 25 (మేజర్ న్యూస్): ప్రజల ప్రాణాలు రోడ్డు ప్రమాదాల్లో పోకూడదనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ద్విచక్ర వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ తెలిపారు. అత్యధిక రోడ్డుప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించక పోవడం వల్లే ప్రాణాలుపోతున్నాయని, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ప్రజలలో అవగాహన పెంపొందించి హెల్మెట్ వాడడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు రక్షించుకోవడంతో పాటు కుటుంబ సభ్యులకు దూరం కాకూడదని ఈ సందర్భంగా ఎస్పీ వివరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నాలుగు రోజుల్లో 1949 మందికి హెల్మెట్ లేకపోవడం వల్ల 312855 జరిమానా విధించినట్టు ఎస్పీ తెలిపారు. ఈనెల 19 నుండి ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగిందని వివరించారు. రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలు కోల్పోకూడదని, రోడ్డు భద్రత నియమాలు పాటించడంతో పాటు హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించి ప్రజల్లో మార్పు కోసమే స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, మరి కొన్ని రోజులపాటు పోలీస్ బృందాలు స్పెషల్ డ్రైవ్ ని కొనసాగిస్తాయని ఎస్పీ తెలిపారు.

# విద్యతోనే బాలల భవిష్యత్తుకు పునాది

**వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమం**

**హాజరైన టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

తొర్రూరు జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక పట్టణ కేంద్రంలోని నితిన్ భవన్లో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల కోసం నిర్వహించిన అక్షరాభ్యాసం 10 వేల పలకల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి స్వయంగా చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ రావు ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని కొనియాడారు. ఫౌండేషన్ చేపడుతున్న విద్యా సేవా కార్యక్రమాలు ఎంతో ప్రేరణాత్మకంగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధికి తమ వంతు కృషిగా తన కుటుంబ ట్రస్ట్ ద్వారా ఒక్క లక్ష రూపాయల తక్షణ విరాళాన్ని ఈ సందర్భంగా అందజేస్తున్నట్టు ప్రకటించారు. విజ్ఞానమే భవిష్యత్తుకు పునాది అవుతుందన్న దృష్టితో చిన్నారుల్లో విద్యపై ఆసక్తి కల్పించేందుకు, అక్షరాభ్యాసాన్ని ప్రోత్సహించేందుకు ఇలాంటి



కార్యక్రమాలు అత్యంత కీలకం అన్నారు . తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

### అద్వైత్ కుమార్ సింగ్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జూన్ 25: బయ్యారం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయిన నామలపాడు పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఇళ్ళ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు.విడతల్లో 5 లక్షల రూపాయలను ప్రభుత్వం సహాయం అందుతుందని అన్నారు. త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అనంతరం బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధులకు సంబందించిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఏజెన్సీ గ్రామాల్లో ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ మరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో విజయలక్ష్మి,డాక్టర్ విజయ్ కుమార్,హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# జల సంరక్షణకు అధిక ప్రాధాన్యత

### తాగు, సాగు నీటికీ కొరత లేదు

### నీరు వృధా కాకుండా ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జూన్ 25, మేజర్ న్యూస్ సూర్య: వివిధ శాఖల ద్వారా భూగర్భ జలాల సంరక్షణ కై విస్తృతంగా కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రిజ్వం బాషా షేక్ తెలిపారు జలశక్తి అభియాన్ క్రింద నేషనల్ వాటర్ అవార్డ్స్-2024 కొరకు కేంద్రం నుండి అధ్యయన కమిటీ సభ్యులు కేంద్ర భూగర్భ జల శాఖ సైంటిస్ట్ డాక్టర్ ఎమ్ . సుధీర్ కుమార్, భూగర్భ జల కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ చరణ్ బుధవారం జిల్లాకి విచ్చేసారు . ఈ సందర్భంగా కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లాలో భూ గర్భ జల వనరుల సంరక్షణ కు తీసుకుంటున్న చర్యల గురించి కేంద్ర బృందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు ముందుగా జిల్లాలో ప్రధాన జలవనరులైన అశ్వరావుపల్లి, చిటకోడూరు, స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ ల సామర్థ్యం తో పాటు సాగు, త్రాగు నీటి వినియోగ వివరాలను కమిటీ సభ్యులకు పి.పి.టి. ద్వారా తెలిపారు నీటి నిర్వహణలో చేపట్టిన కార్యకలాపాలను వివరిస్తూ వివిధ శాఖల ద్వారా పటిష్టమైన కార్యాచరణ రూపొందించి అమలు పరుస్తున్నామన్నారు.నీటిపారుదల శాఖ ద్వారా ఆయకట్టు పెంపుదల కు కాకతీయ కాలువల మరమ్మతులు చేపట్టామని, లైనింగ్ పనులు చేపట్టామని, నీరు వృధా కాకుండా పలు చర్యలు తీసుకున్నామన్నారు.జల సంరక్షణ చర్యల వల్ల తాగు, సాగు నీరు సమృద్ధి గా ఉండటం తో జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. గ్రామ సభలల్లో భూగర్భ జలాల ఆవశ్యకత ను విస్తరిస్తున్నామన్నారు.ఉపాధి



హామీ పథకం ద్వారా గ్రామాలలో వర్షపు నీటిని ఇంకింప చేసేందుకు ఇంకుడు గుంతలు నిర్మించామని, చెరువు, కాలువలు పూడికలు చేపట్టి నీటి సంరక్షణకు కృషి చేస్తూ, ఆయకట్టు పెంపుదల, కాలువలను పటిష్ట పరచడం ద్వారా సాగునీటి సరఫరాలో నీటి వృధాను అరికట్టమన్నారు నీరు పుష్కలంగా ఉండడంతో ఆయకట్టు పెరిగి ఈసారి గతంలో ఎన్నడు లేని విధంగా రబీ సీజన్లో ధాన్యం దిగుబడి అధిక మొత్తంలో వచ్చిందని, రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు జరిపామన్నారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ తోటల సాగు విస్తీర్ణం పెంపుదల చేపట్టామన్నారు. స్ప్రింక్లర్స్, డ్రిప్ వంటి పరికరాల వినియోగంతో నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. అన్ని గ్రామాలలో నర్సరీ లను నిర్వహిస్తూ విస్తృతంగా అన్ని చోట్ల ప్లాంటేషన్ కార్యక్రమాలను చేపడుతున్నామని తద్వారా వర్షాలు బాగా పడేందుకు నీటి సంరక్షణ దోహద పడేలా చేస్తున్నామని తెలిపారు. రిజర్వాయర్ లో నిండా నీరు ఉండడం తో చేపల పెంపకం వలన సుమారు



80వేల మంది మత్స్య కారులు లబ్ది పొందుతు న్నార న్నారు. జిల్లా నుండి అత్యధికంగా వేరే జిల్లా కి చేపలను ఎగుమతి చేస్తున్నట్లు చెప్పారు. రైతు వేదిక లలో సమావేశాలు ఏర్పాటు చేసి నీటిసం రక్షణ విధానాలపై అవగాహన పరు స్తున్నా మని, సేంద్రియ ఎరువు వినియోగం పై అవగాహన పరుస్తున్నామన్నారు. భూగర్భ జలాలు ఇంకిపోకుండా ఇసుక కమిటీ సమా వేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఫ్రైడే, డ్రై డే కార్యక్రమాలు చేపడుతున్నామని, నర్సరీలు, గ్రామపంచాయతీ ట్యాంకర్ ల ద్వారా మొక్కలకు నీటిని సరఫరా జరుగు తుందన్నారు. సమావేశంలో డి.ఆర్.డి.ఓ. వసంత, నీటిపారుదల ఎస్.ఈ. సుధీర్, వ్యవసాయం, ఫిషరీస్ ఇతర శాఖలకి చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ విస్తరణ లక్ష్యాలను పూర్తి చేయాలి

### రైతులకు ఆయిల్ పామ్ సాగు, లాభాలపై అవగాహన కల్పించాలి

### జిల్లాలోఎరువులు,సీడ్స్ సిద్ధంగా ఉంచుకోవాలి, పర్టీలైజర్ షాప్ల తనిఖీ నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 25,మేజర్ న్యూస్ (సూర్య ): ఆయిల్ పామ్ విస్తరణ లక్ష్యాలను పూర్తి చేయాలనిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు.బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, తో కలిసి వ్యవసాయ, హార్టికల్చర్, సహకార శాఖ, ఫర్టిలైజర్స్ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ హార్టికల్చర్ సహకార, సంఘాల బలోపేతం, రైతుల సౌకర్యార్థం అనేక పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు.పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అవగాహన సదస్సులు, ప్రచారం నిర్వహించాలని సూచించారు.పామ్ ఆయిల్ పంట సాగు ద్వారా రైతులకు అనేక లాభాలు చేకూరుతాయని, ప్రభుత్వం కల్పించిన సబ్సిడీ, రాయితీల వివరాలను తెలియపరచాలన్నారు.జిల్లాలో 4500 ఎకరాల లక్ష్యం కాగా ఇప్పటివరకు 542 ఎకరాల లక్ష్యం పూర్తి చేసామని మిగిలిన లక్ష్యాలను ఆగస్టు మాసంలోపు నెలవారీగా ప్రత్యేక కార్యచరణ చేపట్టి లక్ష్యాలు చేరుకోవాలని అన్నారు.ఇప్పటికే క్షేత్రస్థాయిలో తనకి పూర్తయిన 2723 ఎకరాల విస్తీర్ణనాకి ప్రభుత్వం సూచించిన ప్రకారం రాయితీ మినహా సొమ్మును రైతుల నుండి డిడి రూపం సేకరించాలన్నారు.ప్రస్తుత పంటల విస్తీర్ణానికి అనుగుణంగా జిల్లాలో యూరియా 9419.894, డీఏపీ 1299.2, ఎంఓపి 387.66, ఎస్ఎస్పి 830.2, కాంప్లెక్స్ 728264, మెట్రిక్ టన్నులు, నిలువలు సిద్ధంగా ఉన్నాయని రైతులు ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు.ప్రతి వారం రోజులకు ఒకసారి ఫర్టిలైజర్ షాపులను తనిఖీలు నిర్వహించి స్టాకు రిజిస్టర్లను , ఈ పాస్ మిషన్లు సరిచూసుకోవాలన్నారు,ఎలాంటి కొరత లేకుండా చూసుకోవాలని చూసుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల ఆధార్ ఈకేవైసి,





అనుసంధానంతో ఫార్మర్ రిజిస్ట్రి పూర్తి చేయాలన్నారు, రైతుల సౌకర్యార్థం జిల్లాలో సహకార శాఖ ద్వారా (35) ఎరువుల దుకాణాల పాయింట్లు ప్రారంభించి సిద్ధంగా ఉంచామని, రైతుల అవసరాల కు అనుగుణంగా సరిపడా ఎరువులు నిలువలు గోడౌన్సులలో సిద్ధంగా ఉంచడం జరిగిందని అన్నారు, నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు, (రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు) అనే కార్యక్రమం ద్వారా ప్రతి అంశంలో వారికి అవగాహన కల్పించి ప్రచారం చేయాలన్నారు.ఆయిల్ పామ్ విస్తరణకు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ ఆయిల్ ఫెడ్ సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు అందరూ పరస్పర సహకారంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలన్నారు, అంతరం ఉద్యాన దర్శని అనే బుక్కును ఆవిష్కరించారు, ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ అధికారి జి. మరియన్న, ఎడిఎలు శ్రీనివాస్ రావు, మురళీ, విజయ్ చంద్ర, అన్ని మండలాల ఏఓలు, ఏఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్: జూన్ 25, మేజర్ న్యూస్ సూర్య: మత్తు పదార్థాల నివారణే లక్ష్యం గాఅధికారులు సమష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.బుధవారం కలెక్టరేట్లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్ తో కలిసి జిల్లాస్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించి, మాదక ద్రవ్యాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, నషా ముక్త్ భారత్ లో భాగంగా చేపడుతున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మత్తు పదార్థాలు వినియోగిస్తే వాటి వల్ల జీవితం ఏ విదంగా నాశనం అవుతుందనే వీడియోలను పాఠశాల, కళాశాల విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించాలన్నారు. ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలలో తప్పనిసరిగా తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులకు సూచించారు. వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా యువతలో చైతన్యం కల్పించాలని పేర్కొన్నారు. జిల్లాలోని రైల్వే , బస్టాండ్ ప్రాంతాల్లో తరచూ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారణపై కలెక్టర్ సత్య శారద సమీక్షిస్తూ వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల అమలు, రహదారి భద్రత చర్యలు, డ్రైవర్లకు అవగాహన కల్పించడం, అత్యవసర వైద్య సదుపాయాల ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నగరంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఆక్రమణలను తొలగించాలని, పదునైన మలుపులో ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు, పోల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భద్రకాళి జంక్షన్ నుండి ప్రధాన రహదారి నుండి వరంగల్ చౌరస్తా జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ జరిగిందని, విద్యుత్ స్తంభాలు వెంటనే మార్చాలని జిడబ్ల్యూ ఎంసీ, ఎన్ పిడిసిల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించిన 33 ప్రాంతాల (బ్లాక్ స్పాట్లు) సరిచేయడానికి మరమ్మతు పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి ఈఈను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అధునాతన సాంకేతికతను ఉపయోగించాలని సూచించారు. వాహనాలకు, రహదారులకు క్రమం తప్పకుండా భద్రతా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు రోడ్ల పైన చిన్న చిన్న గుంతలను పూడ్చి , హెచ్చరిక బోరడ్స్ ఏర్పాటు చేయాలని , హైవేలలో స్పీడ్ కంట్రోల్ సీసీ కెమరాలను ఏర్పాటు చేయాలని, హైవేలలో రోడ్లకు ఇరువైపుల బ్లాక్ స్పాట్స్ ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల్లో జిల్లాలో మరణించిన 24 మంది కుటుంబాలకు భీమా అందేలా వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు పదార్థాలు రవాణాపై పెట్రోలింగ్ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ లో భాగంగా మాదకద్రవ్యాల నివారణకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి ట్రాఫిక్ ప్రభాకర్, జెడ్పి సీఈఓ రామి రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డీఈఓ జ్ఞానేశ్వర్, జిడబ్ల్యూఓ రాజమణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డిఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఏసీపీ లు సంబంధిత శాఖల అధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ గ్రామీణ లో ఉత్తమ ర్యాంకు సాధించాలి




## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, జూన్ 25, మేజర్ న్యూస్ సూర్య: స్వచ్ఛభారత్ గ్రామీణ్ లో జిల్లా ఉత్తమ మైన ర్యాంక్ సాధించుటకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ గ్రామీణ్ జిల్లాస్థాయి శిక్షణకు కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర గ్రామీణ త్రాగునీటి పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ ప్రతి సంవత్సరం గ్రామాల స్వచ్ఛత స్థాయిని అంచనా వేయడానికి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 ద్వారా పారిశుద్ధ్య ప్రమాణాల ఆధారంగా జిల్లాలకు ర్యాంకులను ప్రకటిస్తుందని తెలిపారు. ఇందులో నాలుగు అంశాల ఆధారంగా పారిశుద్ధ్య అంశాలను సేకరించి జిల్లాల స్వచ్ఛత స్థాయిని సేవ స్థాయి పురోగతి, గ్రామాల్లో స్వచ్ఛత స్థితి , క్షేత్రస్థాయిలో పరిశీలన, వ్యర్థ కేంద్రాల నిర్వహణ, పౌరుల అభిప్రాయాల సేకరణ వంటి అంశాలపై స్వతంత్ర ఏజెన్సీ సర్వే చేసి ర్యాంకులను ప్రకటిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా అంశాలను సమర్థవంతంగా నిర్వహించుటకు రాష్ట్ర స్థాయిలో ఎస్ బి ఎం కన్సల్టెంట్లకు ఇదివరకే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వారు మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బందికి శిక్షణ కల్పించాలన్నారు.ఒక గ్రామాన్ని ఆయా విభాగాల సిబ్బంది, పంచాయతీ సిబ్బంది ఎంపిక చేసుకొని ఆ గ్రామంలో ఆయా పారామీటర్లు అమలయ్యేలా చర్యలు తీసుకుంటూ వెయ్యి మార్కుల ప్రశ్నావళిని పూరించి సమర్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పరిశుభ్రత పెంపొందించడానికి బహిరంగ మల విసర్జనను నిర్మూలించడానికి అవగాహన కల్పించాలని, ఘన, ద్రవ వ్యర్థాలు సమర్థవంతంగా నిర్వహించే విధానాలు పద్ధతులు గ్రామీణ ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజలు పరిశుభ్రమైన జీవనశైలిని అవలంబించే విధంగా పరిశుభ్రత ప్రాముఖ్యత వివరించాలని, పరిశుభ్రత పాటించడానికి ప్రజల్లో మార్పు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత మెరుగుపడడంతో పాటు జిల్లా ప్రజల ఆరోగ్యం జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు జిల్లాలో ఇసుక సమస్య లేదని, ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం మండలం మానసపల్లి ఇసుక రీచ్ నుండి లబ్ధిదారులు మెట్రిక్ టన్నుకు రవాణా చార్జీలతో కలిపి సుమారు 550 రూపాయలతో పొందవచ్చని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 35 వేల తెల్ల రేషన్ కార్డుల సర్వే పక్షం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి డి ఎం హెచ్ ఓ సాంబశివరావు, జ్ఞానేశ్వర్,, డిడబ్ల్యూఓ రాజమణి, డిపిఓ, డి ఎల్ పి ఓ లు ఎంపీడీవోలు, ఏపీవోలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరీష్



దామెర, జూన్25, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు. ముందుగా ప్రాథమిక పాఠశాలలోనితరగతి గదులను సందర్శించి అక్కడున్న ఉపాధ్యాయులు, విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరానికి గాను ఎంత శాతం విద్యార్థుల ఎన్ రోల్ మెంట్ అయిందని, కొత్త యూనిఫామ్స్ విద్యార్థులకు ఇచ్చారా, ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారనే వివరాలను ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో పాఠ్యాంశాలు చెబుతున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలలోని 6, 9వ తరగతు లను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. పాఠశాల ప్రాంగణంలోని మధ్యాహ్న భోజనం వంట గది వద్ద చేస్తున్న వంటలను కలెక్టర్ పరిశీలించారు. అక్కడే ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారుల హాజరు ను పరిశీలించి కేంద్రంలో అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులతో కొద్దిసేపు మాట్లాడారు. కార్యక్ర మంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, స్థానిక తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంఈవో రాజేష్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలి



గీసుగొండ జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య): అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు పిలుపునిచ్చారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 16 వ డివిజన్ పరిధిలోని ధర్మారం గ్రామంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు అతని స్వగృహంలో తల్లి ఎల్లమ్మ జ్ఞాపకార్థం ఇంటి ప్రాంగణంలో మొక్కను నాటారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్,మంజుల,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## అమృతమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



నెల్లికుదురు జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య): మండలం లోని నైనాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నరసయ్య సతీమణి అమృతమ్మ అనారోగ్యంతో బుధవారంమృతి చెందారు .విషయం తెలుసుకున్నమాజీ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ అమృతమ్మ భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులనుఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారుఅంతిమయాత్రలో పాల్గొని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలనిభగవంతున్ని ప్రార్థించారు.

### అమృతమ్మ మరణం గ్రామంలో విషాదాన్ని నింపింది

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవరెడ్డి

గ్రామంలో మాజీ సర్పంచ్ భార్య అమృతమ్మ ప్రతి ఒక్కరితో అత్యంత సాహిత్యంగా ఉంటూ గ్రామస్తులహృదయాలకుదగ్గరైన మనిషి అనారోగ్యంతో మరణించడంతో గ్రామం లోని వ్యక్తులందరూతీవ్రదుక్కంలోకి వెళ్లారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుఎదల్ల యాదవరెడ్డి గ్రామస్తులతో కలిసి ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్పంచుకున్నారు.వారి వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షులుపరిపాటి వెంకట్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్, బత్తిని అనిల్, బిక్కు నాయక్,పెరుమాండ్ల అజయ్,చిర్ర శ్రీను,పెరుమాండ్ల జగన్, పెరుమాండ్లఉపేందర్, నవీన్,బత్తినిఅజయ్ కుమార్,చిర్ర వెంకన్న, పృథ్వీరాజ్, నిశాంత్, వాసిరెడ్డి దేవేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, తోటశ్రీను, యాకన్న, నరసయ్య, సూరయ్య ,వెంకన్న,ఉమ్మగాని కుమార్,ఎన్ ఎస్ యు మండల నాయకులు పెరుమాండ్ల సాగర్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి పై దాడి హేయమైన చర్య

### బిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి



తాడ్వాయి 25మేజర్ న్యూస్ సూర్య : తాడ్వాయి మండలం విలేఖరి శ్రీకాంత్ రెడ్డి పై దాడి చేయడం హేయమైన చర్య అని మాజీ జెడ్పిటిసి ,బిఆర్ఎస్ జిల్లా నాయకుడు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో అవకతవకల గురించి పత్రికలో వార్త రాసినందుకు కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక రిపోర్టర్ పై దాడి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.అధికారంలో ఉండి ప్రతిపక్షాలను గొంతు నొక్కాలని చూస్తున్న కాంగ్రెస్ నాయకులు, సమాజంలో జరుగుతున్న అవకతవకలను, లోపాలను వెలికి తీసే జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్యఅని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని,రాబోవు రోజులలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండగల మల్లయ్య,నాయకులు ఇందారపులాలయ్య,శేషగిరి, జాజ చంద్రం,ఇంద్రారెడ్డి, సోమ నాగమ్మ, దానక నరసింహారావు,కొండూరి నరేష్,సాయిరి లక్ష్మీనర్సు, నరసింహయ్య బి ఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## క్షయ వ్యాధి, మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో

# నిరంతర కృషి చేయాలి

### ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు సూర్య ప్రతినిధి, జూన్ 25, మేజర్ న్యూస్: క్షయ వ్యాధి, వర్షాకాలంలో వచ్చే కీటకజనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో వైద్య ఆరోగ్యశాఖ నిరంతర కృషి చేయాలని, ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను వేగవంతం చేయాలనిజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో క్షయ వ్యాధి నిర్మూలన, కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమా లపై జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. సమీక్షా సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధి, వర్షాకాలంలో వచ్చే కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో వైద్య ఆరోగ్యశాఖ నిరంతర కృషి చేయాలని, ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ డయేరియా లాంటి వ్యాధుల నియంత్రణ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, ఆశా కార్యకర్తలు ఫీవర్ సర్వే చేయడం, సర్వేలో పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు జ్వరం ఉన్నచో వారిపై ప్రత్యేక వైద్య సేవలను అందించాలని, ప్రతి రోజు 20 ఇంటింటి సందర్శనలో లార్వా డివాటరింగ్ చేయడం, దోమల అభివృద్ధి అరికట్టే చర్యల పట్ల అవగాహన పెంపొందించడం, ఆశా కార్యకర్తల' డ్రైడే', ఫీవర్ సర్వేలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సూపర్వైజర్లు నిరంతర పర్యవేక్షణ చేయడం లాంటి కార్యక్రమాలతో కీటక జనత వ్యాధులను అరికట్టవచ్చునని వివరించారు. ప్రథమ చికిత్స కేంద్రాల ఆర్ఎంపి,పి యం పి లు అర్వతకు మించి వైద్యము చేయకూడదని అధిక మోతాదులో యాంటీబయాటిక్ మందులను రోగులకు ఇవ్వకూడదని, మండల పరిధిలో వైద్య ఆరోగ్యశాఖ మండలంలోని గ్రామ కార్యదర్శులతో మీటింగును నిర్వహించుకొని గ్రామాలలో సానిటేషన్, పరిశుభ్రతపై చర్చించుకొని ప్రత్యేకమైన కార్యాచరణతో దోమల అభివృద్ధి నివారణ చర్యలు ఆంటీ లార్వా స్ప్రే , ఆయిల్ బాల్ వేయడం త్రాగునీటిని క్లోరినేషన్ చేయడం లాంటి కార్యక్రమాలతో మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించవచ్చునని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ, ఆరోగ్య కేంద్రాల పరిధిలో రాపిడ్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేసుకోవాలని, పంచాయతీ రాజ్ సిబ్బందితో సమన్వయ పర్చుకోవాలని, వర్షాకాలంలో వచ్చే వ్యాధుల కు ఇచ్చే చికిత్స మందులను సమకూర్చుకోవాలని అన్ని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ సెంటర్లలో అంగన్వాడి సెంటర్లలో ఓఆర్ఎస్ పాకెట్లను నిల్వ ఉంచుకోవాలని వైద్యాధికారులకు తెలిపారు. కార్యక్రమంలో డిపిఓ దేవరాజ్, జిల్లా ఉపవైద్యా ఆరోగ్యాధికారి డాక్టర్ విపిన్ కుమార్ ఐటీడీఏ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ క్రాంతికుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ పవన్ కుమార్ , డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్, డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు ఏ యం ఓ దుర్గారావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆర్బీఎస్కే ఎం సి హెచ్ ప్రోగ్రాం వైద్యులు మీడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులు ల్యాబ్ టెక్నీషియన్స్ ఆరోగ్య కార్యకర్తలు టీబి ప్రోగ్రాం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జీడబ్ల్యూఎస్సీసిఎల్ ను కొనసాగించాలి

### స్మార్ట్ సిటీ జాయింట్ సెక్రటరీ రూప మిశ్రా

### స్మార్ట్ సిటీ పనుల పురోగతి పై వీడియో కాన్ఫరెన్స్

### నగరం నుండి హాజరైన కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



వరంగల్ టౌన్, జూన్ 25, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ను కొనసాగించాలని స్మార్ట్ సిటీ జాయింట్ సెక్రటరీ రూప మిశ్రా అన్నారు. బుధవారం న్యూ ఢిల్లీ నుండి ఎంపిక చేయబడిన స్మార్ట్ సిటీ నగరాల కమిషనర్ లు ఉన్నతాధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో నగరం నుండి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ హాజరై నగరం లో కొనసాగుతున్న స్మార్ట్ పనుల పురోగతిని వివరించారు. ఈ సందర్భం గా జాయింట్ సెక్రటరీ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్నికైన 100 స్మార్ట్ సిటీ నగరాలలో ఎస్ పి వి సి (స్పెషల్ పర్పస్ వెహికల్) లను, వరంగల్ నగరం లో, గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (జీ డబ్ల్యూ ఎస్ సి సి ఎల్) ను మూసి వేయకూడదని యధావిధిగా కొనసాగించాలని, డిసెంబర్ వరకు వివిధ దశలలో కోనసాగుతున్న స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఇందుకోసం ఎలాంటి నిధుల కేటాయింపు జరగదని గతం లో కేటాయించిన నిధుల తోనే సూచించిన గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ( ఐసిసిసి) ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని జాయింట్ సెక్రటరీ తెలిపారు. సమావేశంలో ఈఈ లు శ్రీనివాస్, రవి కుమార్, స్మార్ట్ సిటీ పిఎంసి ఆనంద్ ఓలేటి, ఐటీ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు





# జర్నలిస్ట్ల పై దాడులను ఖండించాలి

### ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, నల్ల బ్యాడ్జీ లతో నిరసన ప్రదర్శనలు

### ఎఎస్పీ శివమ్ ఉపాధ్యాయకు వినతిపత్రం అందచేత

ఏటూరునాగారం, జూన్ 25 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పై మంగళవారం తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడికి పాల్పడగా వారిని కఠినంగా శిక్షించాలని ,విలేకరులపై దాడులను ఆపాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బుధవారం ఏటూరునాగారం మండల కేంద్రంలో ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు నల్ల బ్యాడ్జిలు ధరించి ఏటూరునాగారం బస్టాండ్ సమీపంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బస్టాండ్ నుండి ఐటీడీఏ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఏఎస్పీ శివం ఉపాధ్యాయకు చర్యల నిమిత్తం, దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వినతి పత్రం అందించారు.ఇట్టి కార్యక్రమంలో ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ అబ్జల్ పాషా, ఉపాధ్యక్షులు కుదురుపాక రాజేశ్,ప్రధాన కార్యదర్శి అలువాల శ్రీనివాస్,విలేకరులు నూక ప్రభాకర్,వసంత రమేష్,లకుమయ్య,చింతపల్లి వెంకటేశ్వర్లు,గంపల శివ,వసంత రమేష్ ,బోడ సత్యం,జూపాక కృష్ణ,లాలయ్య,యగ్గడి వెంకటేశ్వర్లు,కుదురుపాక ప్రవీణ్,గౌరీశంకర్,గణపనేని రవి ,ప్రతాప్, తిరుమల్,దామోదర్,పిట్టల శివ, చిటమట గంగాధర్,లకుమయ్య,పెండ్యాల ప్రభాకర్, గంజి రమేష్ ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



### రిపోర్టర్ పై దాడిని ఖండించిన

# వెంకటాపురం జర్నలిస్టులు

### తహసీల్దారుకు వినతిపత్రం అందజేత



వెంకటాపురం,నూగూరు జూన్ 25, సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన ఆంధ్ర జ్యోతి విలేఖరి చల్లగొండ శ్రీకాంత్ రెడ్డి పై కొంతమంది దుండగులు దాడి చేసిన ఘటనను వెంకటాపురం ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు బుధవారం జరిగిన సమావేశంలో తీవ్రంగా ఖండించారు. అవినీతి, అక్రమా లను



వెలుగులోకి తీసుకొచ్చే పాత్రికేయులపై రాజకీయ పార్టీల ముసుగులో ఉన్న రౌడీల దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై దాడులు నివారించేందుకు ప్రభుత్వ పరంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక అతిథి గృహం నుండి నిరసన ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్కు వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బాచినేని ప్రవీణ్ కుమార్, కలకోట సంతోష్ కుమార్, ఎస్. సత్యనారాయణ, రాజేంద్ర ప్రసాద్, హరికృష్ణ, అశోక్, సమ్మయ్య, కే. ప్రసాద్, గణేష్ శ్రీకాంత్ వికాస్ శ్యామ్ శేఖర్ గోపి, రాజు, రవి, ముత్తినేని, భాస్కర్ వాసం నాగరాజు, , రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# దుంపెల్లిగూడెం గ్రామంలో సీసీ టీవీ కెమెరాలను ప్రారంభించిన పసర ఎస్ఐ

### నేరాల నియంత్రణ కోసమే సీసీ కెమెరాలు

### సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రతి గ్రామం ఉండాలి

### పసరా ఎస్ఐ అచ్చ కమలాకర్

గోవిందరావుపేట, 25 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని దుంపెల్లిగూడెం గ్రామంలో గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పసర సబ్ ఇన్స్పెక్టర్ అచ్చ కమలాకర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భముగా కమలాకర్ మాట్లాడుతూ నేరాలు నియంత్రణలో ఉండాలంటే ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఉండాలని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రతి గ్రామం ఉండాలనే ధ్యేయంతో గోవిందరావుపేట మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామస్థుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఇందులో భాగంగా దుంపెల్లిగూడెం గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించిన వెంటనే సహకరించిన గ్రామస్తులకు ఈ సందర్భంగా ఎస్సై ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సీసీ కెమెరాలు ఏర్పాటులో సహకరించిన గ్రామస్తులు సామ శ్రీనివాస్ రెడ్డి, భూక్య రాజు, బొల్లు యాకాంబ్రం, పన్నాల అభిలాష్, ఎండి.అఫ్జల్, బానోత్ రవి కిషోర్, బానోత్ రవి, బొల్లు ఐలయ్య, బొల్లు వెంకన్న, ఎర్రబోయిన కుమార్, కొత్త రాజేందర్ రెడ్డి, పోరిక రాజు, యలమకొండ వెంకన్న, సూదిరెడ్డి లక్ష్మారెడ్డి, లావుడియా రాజు, సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, గోపతి రమేష్, నన్నెబోయిన అశోక్, మేడ మధు, నద్దునూరి వెంకటేష్, బద్దం అంతిరెడ్డి, బద్దం పద్మారెడ్డి, భూక్య వెంకట్రామ్, డాక్టర్ రమేష్, అల్లిపురం సందీప్, కందాల పద్మ, బానోత్ రాజేశ్వరి, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలి

### హెచ్ఎం పోతు రాజశేఖర్



ఏటూరునాగారం,జూన్ 25( మేజర్ న్యూస్ సూర్య ): ఎంపీపీఎస్ ఏటూరునాగారం నార్త్ పాఠశాలలో బుధవారం 15 మంది విద్యార్థులు కొత్తగా అడ్మిషన్లు పొందారు..వీరందరూ ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు కావడం విశేషం..గత కొన్ని సంవత్సరాలుగా నార్త్ పాఠశాలలో ఉపాధ్యా యులు ఇంగ్లీష్ మీడియం లో నాణ్యమైన విద్యను బోధించడం గురించి తెలుసుకొని వారి పిల్లలను పాఠశాలలో జాయిన్ చేయడం జరిగింది.. టౌన్ నుంచి రెండున్నర కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికీ ఆటో మాట్లాడుకుని విద్యార్థులను రోజు పంపిస్తామని వారు తెలియజేశారు.. అలాగే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని కూడా వారు తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయటానికి వారందరూ తీసుకున్న నిర్ణయాన్ని ప్రధానోపాధ్యాయులు పోతు రాజశేఖర్ వారిని అభినందించడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి వరలక్ష్మి , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పేదరికానికి ఉన్నత చదువులు అడ్డుకాకూడదు

### చదువులో రాణిస్తున్న పేద విద్యార్థికి

### పూర్వ విద్యార్థి లవ కుమార్ చేయూత



గోవిందరావుపేట, జూన్ 25 (మేజర్ న్యూస్ సూర్య) : ఉన్నతమైన చదువు లతో అనుకున్న లక్ష్యాన్ని చేరేందుకు పేదరికం అడ్డు కాకూడదు అని చదువులలో రాణిస్తున్న విద్యార్థికి మరో పూర్వ విద్యార్థి అందించాడు. వివరాల్లోకి వెళితే2025 పదో తరగతి ఫలితాల్లో జడ్.పి.హెచ్.ఎస్ పసర పాఠశాలలో అగ్రస్థానం లో నిలిచిన పేద విద్యార్థిని బెజ్జరబోయిన స్రవంతికి ఇదే పాఠశాలలో 2010లో చదువుకొని నేషనల్ లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ కంపెనీలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గా ఉన్నత స్థాయి ఉద్యోగం చేస్తున్న పూర్వ విద్యార్థి పొన్నం లవ కుమార్ తన గురువైన కళ్యాణపు రమేష్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ చేతుల మీదుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు కళ్యాణపు రమేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన పున్నం లవకుమార్ ఉన్నత స్థాయిలో స్థిరపడడానికి, పేద విద్యార్థినికి సహాయం చేయడానికి ప్రధాన కారణం చదువు మాత్రమేనని, చదువును ఆయుధంగా చేసుకుని తన పేదరికాన్ని తరిమి వేశాడని గుర్తు చేశారు. విద్యార్థినీ, విద్యార్థులందరూ క్రమశిక్షణగా



చదువుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబ నేపధ్యం కలిగిన పోన్నం లవకుమార్ 2010లో పదవ తరగతి లో 561 మార్కులు సాధించి ఐఐఐటి బాసరలో సీటు సంపాదించాడని ఉన్నత స్థాయిలో స్థిరపడ్డాడని, తన ఎదుగుదలకు కారణమైన జడ్పీహెచ్ఎస్ పాఠశాలను 2010లో తనకు సహాయం అందించిన పసర వర్తక సంఘం వారి ఆర్థిక సహాయాన్ని మరవకుండా, ఆ మేలును గుర్తు చేసుకుని పేద విద్యార్థిని స్రవంతికి సహాయం చేయడం గర్వించదగిన విషయమని, స్రవంతి కూడా అలాగే చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడి పేద బిడ్డలకు సహాయం చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి శ్రీనివాస్, పొన్నం లవ కుమార్ కు, పూర్వ ఉపాధ్యాయులు కళ్యాణపు రమేష్ కు, పూర్వ విద్యార్థులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బ క్రాంతికుమార్, సభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి, కర్ర సాంబశివుడు, జక్కుమల్లేష్ , భిక్షు రాథోడ్, పాఠశాల ఉపాధ్యాయులు రవికుల శేఖర్, కే.సమేశ్వరరావు, కే జ్యోతి, డి సమ్మయ్య, హాజీ నూరాని, హేమలత,లక్ష్మీ, కె చంద్రారెడ్డి, నరేందర్, శారద, రాజయ్య, వెంకటేశ్వర్లు, సంజీవ, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అభివృద్ధి సాధించేందుకే

# స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు

### వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అభివృద్ధికి ముందుకు సాగాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వి-హబ్ సీఈవో సీతా

దామెర, జూన్ 25, మేజర్ న్యూస్ సూర్య: పరకాల నియోజకవర్గానికి చెందిన మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించేందుకు పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ ను దృఢ సంకల్పంతో ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదెల్లలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ లో పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమంను సెర్ప్, వి-హబ్, డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆవరణలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మొక్కలు నాటారు. జ్యోతి ప్రజ్వలన చేసి అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి



ఇంటిలో ఒక మహిళ ప్రాథమికంగా చిన్న పారిశ్రామికవేత్తగా అంచెలంచలుగా ఎదగడానికి ఇది ఒక పునాది అని పేర్కొన్నారు. ఆలోచన, ఉత్సాహం ఉంటే సరిపోదని దానికి ఎంతోమంది సహకారం అవసరమని అన్నారు. ఒకరోజు పేపర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను పారిశ్రామిక వేత్తలుగా, కోటీశ్వరులను చేయాలనే వివరాలతో కూడిన వార్తను తాను చదివిన తర్వాత పరకాల నియోజకవర్గంలోని మహిళలను ఆర్థికంగా ఎదిగే విధంగా తోడ్పాటు అందించాలని బలమైన సంకల్పం తనలో కలిగిందన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా అండగా నిలిచారని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే జిల్లా



కలెక్టర్, డిఆర్డిఏ, వి-హబ్ అధికారులతో పలుమార్లు సుదీర్ఘంగా చర్చించి పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మ్యానుఫ్యాక్చరింగ్ తో పాటు మహిళా డెయిరీ ఏర్పాటుకు కార్యరూపం తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, డిఆర్డిఏ, వీ హబ్ అధికారులు తాను ఊహించిన దానికంటే ఎక్కువగా పనిచేశారని అందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలనే ఆలోచన తనదని, దాన్ని కార్యరూపం దాల్చేలా చేసింది జిల్లా కలెక్టర్, డిఆర్డిఓ, అధికారుల కృషి, సహకారంతోనే సాధ్యమవుతుందన్నారు. మహిళా శక్తిని తట్టుకునే శక్తి ఈ ప్రపంచంలో దేనికి లేదని, సాధ్యము కాదు అని అన్నారు. ఒక ఇంట్లో మహిళ ఆలోచనా విధానంతోనే ఆ కుటుంబంలోని భవిష్యత్ తరాలు బాగుంటాయని పేర్కొన్నారు. అందుకే మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ఆలోచన చేసి ముందుకు సాగాలని అన్నారు. తాను తొలిసారిగా 1994లో ఎమ్మెల్యేగా ఎన్నికై వివిధ అభివృద్ధి



కార్యక్రమాలను చేపట్టినట్లు పేర్కొన్నారు. 1999లోను దేశంలో మరెక్కడా లేని విధంగా పాకాల మహిళా బ్యాంకును ఏర్పాటు చేశామని, ఇప్పుడు దాని మూలధనం రూ. ఐదు కోట్ల టర్నోవర్ తో విజయవంతంగా ముందుకు సాగుతుందన్నారు. ఆనాడే ప్రతి మండలంలో మహిళా సమైక్య భవనాలను నిర్మించామని తెలిపారు. పాకాల మహిళా బ్యాంక్ నేటికి విజయవంతంగా సాగుతుందంటే మహిళల క్రమశిక్షణ, అంకితభావమేనని అన్నారు. పరకాల నియోజకవర్గానికి చెందిన మహిళలు ఆర్థిక పురోభివృద్ధిని సాధించేందుకు స్కిల్ డెవలప్మెంట్, డెయిరీ, స్టిచ్చింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి అన్ని సౌకర్యాలు అందించడానికి తనతో పాటు అధికారులు ఉన్నారని, ఇక మీరే అభివృద్ధి చెందాలని మహిళలను ఉద్దేశించి అన్నారు. మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ లో తయారయ్యే వస్తువులు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి కూడా వి-హబ్ తోడ్పాటునందిస్తుంద న్నారు. సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మహిళలు సాధికారతను సాధించాలని అన్నారు. లాదేళ్లలో ఏర్పాటు చేస్తున్న పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ జాతీయ స్థాయిలో రోల్ మోడల్ గా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను మాట్లాడుతూ పరకాల మహిళా స్కిల్ డెవలప్మెంట్, మినీ మ్యానుఫ్యాక్చరింగ్, మహిళా డెయిరీ ఏర్పాటు గురించిన వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, దామెర తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, వీహబ్ ప్రతినిధులు, పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

---

## గిరిజన విద్యార్థి జాటోత్ రమేష్ కి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్



నర్సింహుల పేట జూన్ 25 సూర్యా మేజర్ న్యూస్. గిరిజన విద్యార్థి జాటోత్ రమేష్ కి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టర్. మండలంలోని మారుమూల ప్రాంతంలో కొమ్ముల వంచ గ్రామపంచాయతీ శివారులో ఉన్న దుబ్బ తండకు చెందిన గిరిజన విద్యార్థి జాటోత్ రమేష్ కి ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్డీ చేసి డాక్టరేట్ పట్టాను పొందాడు. ఓ గిరిజన కుటుంబంలో పుట్టిన ఇతను ఏడు సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు సైకిల్ మీద పడేసుకుని ఎడమ చేయిని కోల్పోయినాడు. అయినప్పటికీ అంతటితో ప్రయత్నం ఆగకుండా బీద కుటుంబం, అంగవైకల్యం అడ్డు కాదని పట్టుదలతో చదువులో కష్టపడి వెనుకంజ వేయకుండా ఉస్మానియా యూనివర్సిటీలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ పట్టాను పొందాడు. అనంతరం రమేష్ మాట్లాడుతూ పట్టుదలతో శ్రమించి చదువుకుంటే ఏదైనా సాధించవచ్చని ఆయన అన్నారు. అందుకు సహకరించిన నా తల్లిదండ్రులకు నా కుటుంబ సభ్యులందరికీ మరియు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

---

## స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామిణ్ 2025లో జిల్లా ముందంజ లో ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జూన్ 25, మేజర్ న్యూస్ సూర్య: స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2025 లో జిల్లా ను దేశంలో అగ్రగామిగా నిలపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు .బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో అన్ని మండలాల ఎంపీడీవోలు, ఖ0, ఎంపీ ఓ , ఏపీవో, అన్ని పంచాయితీ కార్యదర్శులకి ఎస్.ఎస్.జి-2025 పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ₹జిల్లా కలెక్టర్







రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య కార్మికుల పనితీరు బాగుండాలన్నారు ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా సరైన పారిశుద్ధ్య నిర్వహణకు ప్రతీ గ్రామానికి 20 చొప్పున ఇంకుడు గుంతలను నిర్మించాలన్నారు. ఎస్.ఎస్.జి(జి) పారామీటర్స్ అన్నీ సరిగా ఉండేలని, ప్రతి పౌరుని ద్వారా మొబైల్ యాప్ ద్వారా సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఇచ్చేలా కృషి చేసి జిల్లా ప్రతిష్టను నిలపాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ కి సంబందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారిణి స్వరూప, డి.ఎల్.పి.ఓ వెంకట్ రెడ్డి, కర్ణాకర్ తదితరులు పాల్గోన్నారు.



## విలేకరిపై దాడిని తీవ్రంగా ఖండించిన బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు

తాడ్వాయి జూన్ 25మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నార్లపురంలో కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడిన ఆంధ్రజ్యోతి విలేకరి చల్లగొండ శ్రీకాంత్ రెడ్డి ని జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేకరి పై దాడిని ఖండిస్తూ ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికి బావప్రకట స్వేచ్చ ఉంటదని అందువలన ఆంధ్రజ్యోతి విలేకరి తన కర్తవ్య విధి నిర్వహణలో భాగంగా మండలంలోని సమస్యలు, ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో జరిగిన అవకతవకలు మీద వార్తలు రాసినందుకు కాంగ్రెస్ పార్టీ నార్లపురం గ్రామానికి చెందిన నాయకులు తాడ్వాయి నుండి మేడారం వెళ్లే మార్గం లో కాపుకాసి దాడి చేసి తీవ్రంగా గాయపరచడం హేమమైన చర్య గా ఖండిస్తూ మంత్రి సీతక్క అండదండలు చూసుకొని పచ్చని అటవీ గ్రామాలలో ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ గుండాఇజం చేసే ఇలాంటి నాయకులను చట్టప్రకారం చర్యలు తీసుకోని జైలుకు పంపాల్సిందిగా విలేకరి పై దాడి ని ప్రతి ఒక్కరు కండించాల్సిందిగా ఈ కేసులో ఎంత పెద్ద నాయకులు ఒత్తిడి తెచ్చిన కేసును నిస్పాక్షితపతంగా దర్యాప్తు చేసి విలేకరిపై దాడి చేసిన వారికీ తగిన శిక్ష పడేటట్లు చేయసిందిగా పోలీస్ అధికారులను కోరు.విలేకరిని ఈ కార్యక్రమంలో బీజేపీ తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి,జిల్లా కన్వీనర్ శ్యాంప్రసాద్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి జంగా హన్మాంతరెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భూక్యా శ్రీను,కోశాధికారి అలకుంట చిన్న, నాయకులు జీడీ ప్రశాంత్, మొక్క నరేష్,రాదారపు కిరణ్, రవికిరణ్, చంద్రశేఖరరెడ్డి చింతల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులు అమానుషం



### దాడి చేసిన వారిని కఠినంగా శిక్షంచి పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

### రేగొండ మండల జర్నలిస్టుల డిమాండ్

రేగొండ,జూన్ 25,మేజర్ న్యూస్ (సూర్య) : ప్రజలకు జరుగుతున్న అన్యాయాలు, దోపిడీలపై నిష్పక్షపాతంగా వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమానించడమేనని, జర్నలిస్టులపై దాడులకు నిరసనగా బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారి ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జిలతో రేగొండ మండల జర్నలిస్టులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మండలనికి చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం అమానుషమని,నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని, నిజాన్ని నిర్భయంగా రాస్తున్న విలేకరులపై దాడులు చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. తక్షణమే మంత్రి సీతక్క చొరవచూపి దాడి



జరిగిన శ్రీకాంత్ రెడ్డి కి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టెం కోటి లింగం,బండి సోమయ్య,కటకం రాజు, నామాల రమేష్, పల్నాటి రాజు, బండి శ్రీనివాస్, రొంటాల శంకర్, సుంకరి శ్రీధర్, వెంగల రణదీర్, మంతెన మధు, సురేష్, బండి కమలాకర్, గుర్రం స్వరాజ్, మార్త రాజు, బోయిని రాజు,రహీం పాషా, అంబాలా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యా సంస్థల కంటే మెరుగైన ఫలితాలు సాధించాలి

### ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

### గిరిజన హాస్టల్ ను గిరిజన ఆశ్రమ పాఠశాలగా మార్పు

### గురుకుల పాఠశాల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా

### మాజీ ఉప ముఖ్యమంత్రి,శాసన సభ్యులు కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, జూన్25,మేజర్ న్యూస్(సూర్య): ఉపాధ్యాయులు ,అధికారు లు విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని మాజీ ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారంజనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి పరిధిలోని శివునిపల్లి గ్రామంలో గిరిజన హాస్టల్ డార్మీటరీ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిలాఫలాకాన్ని ఆవిష్కరించి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన హాస్టల్ భవనం పూర్తిగా నిరూపయోగంగా ఉందని తన దృష్టికి వచ్చిన వెంటనే 63లక్షల 50వేల రూపాయలు మంజూరు చేయించి పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయించి ఈ రోజు పున: ప్రారంభించుకున్నామని తెలిపారు. అతి త్వరలోనే గిరిజన వసతి గృహాన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రహరీ గోడ, ల్యాండ్ లేవలింగ్ చేయాల్సిన అవసరం ఉందని దీనికి త్వరలోనే ప్రతిపాదనలు పంపి మంజూరు చేయిస్తానని అన్నారు.ఏ నియోజకవర్గంలో లేని విధంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో గురుకుల పాఠశాలలు ఉన్నాయని అన్నారు.త్వరలో నియోజకవర్గంలోని అన్ని గురుకుల, కస్తూరిభా, మాడల్, ఆశ్రమ పాఠశాలల ప్రిన్సిపాల్స్ తో సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జిలను, కాస్మోటిక్ ఛార్జిలను పెంచిందని గుర్తు చేశారు. కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ఫలితాలు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో వెంకన్న,తహసిల్దార్ వెంకటేశ్వర్లు, చిల్పూర్ గుట్ట ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు, డిటిడివో ప్రేమకళ,డిఈవో బోజన్న, ఏటిడివో రూపాదేవి, ఏవో నాగసాగర్,ఎంఈవో జి.కొమురయ్య,మాజీ ఎంపీటీసీ గుర్రం రాజు, ఫాతి కుమార్,గన్ను నర్సింహులు,గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ దరావత్ రాజు,హెచ్ డబ్ల్యువో ఎం.వెంకటేష్ ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వందరోజుల యాక్షన్ ప్లాన్ సమర్ధవంతంగా అమలు చేయాలి

### సి డి ఎం ఏ డా.టీ కే శ్రీదేవి

### రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కమిషనర్లు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

### బల్దియా ప్రధాన కార్యాలయం నుండి హాజరైన కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

వరంగల్ టౌన్, జూన్ 25, మేజర్ న్యూస్ సూర్య: వందరోజుల యాక్షన్ ప్లాన్ సమర్ధవంతంగా అమలు చేయాలని సి డి ఎం ఏ డా.టీ కే శ్రీదేవి అన్నారు.బుధవారం రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కమిషనర్ లు అధికారుల తో హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో సి డి ఎం ఏ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిడిఎంఏ మాట్లాడుతూ





మున్సిపాలిటీలు ఆదాయ వనరులను పెంచుకోవడానికి భువన్ అప్ ను సద్వినియోగం చేసుకోవాలని అంతేకాకుండా కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ లో ఉన్న ట్రేడ్ లైసెన్స్ వసూళ్లను క్రమం తప్పకుండా చేపట్టాలని ట్రేడ్ లైసెన్సులు ఉన్న ప్రాపర్టీస్ లను కమర్షియల్ గా మార్చాలని (కన్వర్ట్) దీనివల్ల మున్సిపాలిటీలకు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. శానిటేషన్ ప్రక్రియలో భాగంగా తడి పొడి చెత్తను వేరు చేసి అందించేలా ప్రోత్సహించడం, తడి చెత్తను కాంపోస్టుకు ఎరువు గా మార్చి వినియోగించుకోవడం వల్ల డంప్ యార్డు ల పైన గణనీయం గా ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. అనిమల్ బర్త్ కంట్రోల్ (ఏ బి సి)పట్ల అవగాహన కలిగించడం చిల్డ్రన్ పార్క్, జంక్షన్ ను అభివృద్ధి చేయడం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా వంద రోజుల ప్రణాళికలో భాగంగా నగరంలో చేపట్టిన కార్యక్రమాలను కమిషనర్ సి డి ఏం ఏ కు వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కమిషనర్ జోనా, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ , డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, రాజేశ్వర్, హెచ్ ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి ఎంహెచ్ఓ డా. రాజేష్, ఈ ఈ శ్రీనివాస్, డి ఎం సి రజిత రాణి ,టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పాత్రికేయుడి పై జరిగిన దాడిని ఖండించిన ఆదివాసీ సంఘాలు

### పాత్రికేయులకు, ప్రజా సంఘాలకు రాష్ట్రం లో రక్షణ లేదు

### దోషులను కఠినంగా శిక్షించాలని

### డిమాండ్ చేసిన ఆదివాసీ సంఘాలు

వెంకటాపురంనూగూరు జూన్ 25 సూర్య మేజర్ న్యూస్ : ఆరవ గ్యారంటీ గా ప్రజా స్వామ్యాన్ని రాష్ట్రం లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ పౌరుల పైన, పత్రికా విలేకరుల పైన, ప్రజా సంఘాల పైన దాడులు జరుగుతూ ఉంటే ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని ఆదివాసీ సంఘాల నాయకులు ఆరోపించారు. తాడ్వాయి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పైన మంగళవారం జరిగిన దాడిని ఆదివాసీ నవనిర్మాణ సేన, తుడుందెబ్బ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు అయిన చింత సోమరాజు, కుంజ మహేష్, తాటి నాగరాజు బుధవారం తీవ్రంగా ఖండించారు. వెంకటాపురం మండల కేంద్రం లోని ప్రభుత్వ రోడ్లు భవనాల శాఖా విశ్రాంతి అతిథి గృహం యందు ఆదివాసీ నవనిర్మాణ సేన, తుడుందెబ్బ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్, తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి చింత సోమరాజు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తాటి నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పైన జరిగిన దాడి అమానుషం మైనదని అన్నారు. ప్రజల సమస్యలను, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు ప్రతీకారంగా అధికార పార్టీ మసుగు లో దాడులు చేసిన రాజకీయ గుండాలను కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లన్ని అనర్హులు అయిన కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించారని రాస్తే దాడులు చేస్తారా అని



ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్ల లో అనేక అవకతవకలు జరిగాయని ఆదివాసీ సంఘాల నాయకులు అన్నారు. ఇటీవలే కాలంలో పాత్రికేయుల పైన దాడులు పెరుగుతున్నప్పటికి ప్రభుత్వం ఎటువంటి నివారణ చర్యలు చేపట్ట లేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులకు పాల్పడ్డ దుండగులను అరెస్ట్ చేసి ప్రభుత్వం తమ శుద్ధిని నిరూపించు కోవాలని అన్నారు. దుండగులను తక్షణమే అరెస్ట్ చేయక పోతే దశలు వారీగా ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి , ప్రభుత్వ తప్పులను ప్రజలకు తెలియజేసే పాత్రికేయులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమం లో మడకం నరేష్, ఉయిక గోపి, బొగ్గుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డైరీలు అందజేత



గీసుగొండ జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య)వంచనగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ ట్రైసిటీ సహకారంతో డైరీ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు అనిశెట్టి కమల ఉపాధ్యాయులు కె.మధుకర్,కె. హైమావతి, కటంగూరు రాంగోపాల్ రెడ్డి, ఎమ్ డి సలీం పాషా,ఎస్.దిలీప్ కుమార్, కె లక్ష్మయ్య,ఎమ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి పత్రికా విలేఖరి పై దాడిని ఖండించిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంప రాంబాబు



వెంకటాపురంనూగూరు జూన్ 25 సూర్య మేజర్ న్యూస్ : ఆంధ్ర జ్యోతి పత్రికా విలేఖరి పై దాడిని ఖండించిన బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు గంప రాంబాబు మాట్లాడుతూ ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి పత్రిక విలేకరిపై కాంగ్రెస్ నాయ కులు కార్యకర్తలు దౌర్జన్యంగా దాడి చేయ ాని తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ పార్టీ నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నటువంటి జర్నలిస్టుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తూ అన్యాయంగా ఆంధ్రజ్యోతి పాత్రికేయుడు పై దాడులకు తెగబడుతున్న అధికార పార్టీ కార్యకర్తలు కళ్ళుండి చూడలేని చెవులు ఉండి వినలేని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మరియు జిల్లా మంత్రి సీతక్క ఇకనైనా ఇటువంటి సంఘటనలు ఇకముందు ఎప్పుడు పునావృతం కాకుండా వెంటనే పోలీసులకు ఆదేశాలు జారీ చేసి దాడి చేసినటువంటి నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి బాధిత విలేకరికి న్యాయం జరిగేటట్లు చూడాలని సూచించారు.

## రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి పై దాడి బాధాకరం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్



తాడ్వాయి జూన్ 25మేజర్ న్యూస్ సూర్య : తాడ్వాయి మం డల రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి పై దాడికి పాల్పడడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో బుధవారం ఆయన మాట్లాడుతూ పాత్రికేయులపై మాకు చాలా గౌరవం ఉన్నదని,శ్రీకాంత్ రెడ్డి పై దాడికి కాంగ్రెస్ పార్టీ కి ఎలాంటి సంబంధం లేదన్నారు. దాడికి గల కారణాలు వారి వారి వ్యక్తిగత విషయాలని ఏది ఏమైనప్పటికీ రిపోర్టర్ పై దాడి చేయడం దురదృష్టకరమన్నారు.దినిపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దృష్టికి తీసుకువెళ్లి విచారణ జరిపి పార్టీకి సంబంధించి దాడి జరిగిందని తెలిస్తే ఖచ్చితంగా పార్టీ పరంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. కాంగ్రెస్ పార్టీకి ఎవరు అతీథులు కారని తప్పు ఎవరు చేసిన ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.పోలీసు అధికారులు దిని పై పూర్తి విచారణ జరపాలని కోరారు.

# మత్తు ఏ రూపంలో ఉన్నా ప్రాణాంతకం, యువత సహకారంతోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యం

### ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్

### క్రమశిక్షణాయుతమైన జీవన శైలితోనే యువత ఎదగాలి

### సిడిపిఓ ఈపి . ప్రేమలత

ఏటూరునాగారం. జూన్ 25 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో బుధవారం రోజున మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన స్కీమ్ లో భాగంగా నషాముక్త్ భారత్ అభియాన్ కార్యాచరణ ప్రకారం మత్తు మాదకద్రవ్యాల నిషేధం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముందుగా కార్యక్రమానికి సభాధ్యక్షత వహించినటువంటి కళాశాల ప్రిన్సిపాల్ పి. రేణుక మాట్లాడుతూ ఈ దేశాన్ని నడిపేది యువశక్తి అని, దేశ భవిష్యత్ కి ముఖ్యమైన యువత డ్రగ్స్ నిరోధానికి అంకిత భావంతో కట్టుబడి ఉండాలని, అప్పుడే ఈ దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ మత్తు ఏ రూపంలో ఉన్నా ప్రాణాంతకమని, యువత సహకారంతోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యం అని అన్నారు. డ్రగ్స్ అనేవి ఆనంద కారకాలు కాదని, అవి ప్రమాదం మాత్రమే కాకుండా ప్రాణాంతకం అని అన్నారు.యువత తాత్కాలిక ఆనందాల కోసం భ్రమపడి శాశ్వతమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. సమాజం లో ఎంతో మంది యువత డ్రగ్స్ కి బానిసలుగా మారి కన్న తల్లితండ్రులకు భారం



అవుతున్నారని తెలిపారు.విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది యువకులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని అందులో మారిన వారు మంచి జీవితాన్ని కొనసాగిస్తున్నారని, మారని వారు తమ జీవితాలను విచ్చిన్నం చేసుకుంటున్నారని అలా ప్రాణాలను కోల్పోయిన పిల్లలను చూడడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. యువత పాశ్చాత్య ధోరణికి అలవాటు కావడం వల్ల అదే ఒరవడిలో డ్రగ్స్ అలవాటు కావడం జరుగుతుందని, కానీ ఆ దురలవాటుకు వారు మాత్రమే బలికారని డ్రగ్స్ తీసుకున్న వారి ద్వారా ఏ సమయం లోనైన ఏ రకంగానైనా ఎవరైనా బలి కావచ్చని అన్నారు. డ్రగ్స్ కి బానిస అయిన వారిని నేరస్తులుగా చూడకూడదని, వారిని బాధితులుగానే పరిగణించాలని అన్నారు. మీ



పరిసరాల్లో ఎవరైనా డ్రగ్స్ కి బానిస అయితే తప్పకుండా పోలీస్ టోల్ ఫ్రీ 100 కి సమాచారం ఇవ్వాలని, తద్వారా వారిని పునరావాస కేంద్రాల్లో చేర్పించి వారిని తిరిగి మామూలు వ్యక్తులుగా మారుద్దామని పిలుపునిచ్చారు.అనంతరం మరో ముఖ్య అతిథి ఏటూరునాగారం సీడీపీఓ ఈ పి ప్రేమలత మాట్లాడుతూ డ్రగ్స్ అనేవి మా సంబంధాలను విచ్చిన్నం చేస్తున్నాయని అన్నారు. డ్రగ్స్ వాడకం అత్యధికంగా యువతలోనే ఉండటం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. మత్తు ఏ రూపం లో ఉన్నా అది జీవితానికి అత్యంత ప్రమాదకరం అని అన్నారు. మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం వలన వాటిని వినియోగించుకున్న వారు సమాజంలో వావి వరుసలు మరచి మృగంలా మారే ప్రమాదం ఉందని అన్నారు.టెక్నాలజీ ఎంత చేతిలో ఉన్నా, దాన్ని సరైన దిశలో వినియోగించే విధానం తెలియకపోతే అది మన



జీవితాలను వినాశకరం చేస్తుందని అన్నారు. కావున యువత అనునిత్యం అప్రమత్తత తో ఉండాలని, క్రమశిక్షణాయుతమైన జీవన శైలితోనే యువత ఎదగాలని సూచించారు.అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ మాట్లాడుతూ యువత అంటే కేరింతలు, గిలిగింతలు అనే రోజుల నుండి క్లబ్బులు, పబ్బులు, డ్రగ్స్ అనుకునే రోజుల వరకు పరిస్థితులు మారాయని అన్నారు. అనంతరం మత్తు, మాదక ద్రవ్యాల రకాలు, ప్రభావం, వాటి వలన కలిగే నష్టాలు వంటి విషయాలను పి.పి.టి. ద్వారా వివరించారు. మత్తు, మాదక ద్రవ్యాల ప్రభావం మీద ప్రత్యేకంగా రూపొందించిన వీడియోలను ప్రదర్శించారు. చివరగా మాట్లాడుతూ ఇతరుల ప్రభావాలనుండి దూరంగా ఉంటూ, ఆత్మ నిగ్రహం పాటించడంతోనే ఈ డ్రగ్స్ ను అరికట్టగలమని, అది యువత చేతుల్లోనే ఈ ఉన్నదని అన్నారు.అనంతరం కమ్యూనిటీ ఎడ్యుకేటర్ డి. అనూష ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారితో డ్రగ్స్ నిర్మూలన కొరకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.అనంతరం గతంలో నార్కోటిక్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన వారికి అతిథుల చేతిమీదుగా బహుమతులు అందించారు. చివరగా ఈ కార్యక్రమం లో భాగంగా డిగ్రీ కళాశాల ప్రాంగణం లో మొక్క లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకయ్య, నిషా ముక్త్ భారత్ కార్యక్రమం ఇంచార్జ్ నాగేంద్ర, ఎఫ్ ఆర్.ఓ.గణేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, డి హెచ్ ఈ డబ్ల్యూ.డీఎంసీ రమాదేవి, డి. సి. పి.యు ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్. హరికృష్ణ, చైల్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఏ. నరేష్, డిగ్రీ కళాశాల సిబ్బంది, అధికారులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రజా ప్రభుత్వం పై విమర్శలు

### పూటకో పార్టీ మారుకుంటూ చిల్లర రాజకీయాలు చేయడం మీకు అలవాటు అయిపోయింది

### కాంగ్రెస్ పార్టీ పై విమర్శలు చేసే ముందు రామసాయం శ్రీనివాస్ రెడ్డి ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని డిమాండ్

### తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర డిమాండ్

తాడ్వాయి జూన్ 25మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రము లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర మాట్లాడుతూ తాడ్వాయి మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి 7184 మంది రైతులకు 10,8825792 రూపాయలు,భూమి 1813763 ఎకరాలకు గాను తొమ్మిది రోజులలో రైతులకు ఇంత సాయం చేయడం దేశ చరిత్రలోనే తొలిసారి అని అన్నారు.మండల రైతులు సంతోషం వ్యక్తం చేశారు.ఇది మీకు కంటికి కనపడట్లేదా రామసహాయం శ్రీనివాస్ రెడ్డి మీరు పూటకో పార్టీ మారుకుంటూ చిల్లర రాజకీయాలు చేస్తూ రోజులు గడుపుతున్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల పార్టీ, గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏకకాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ చేసినం,అకాల వర్షాల వల్ల నష్టం వస్తే పంటకు నష్టపరిహారం అందించాం. అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల కాలంలోనే దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దక్కుతుందని, అలాగే రైతు భరోసా ద్వారా



ఏడాదికి పన్నెండు వేల రూపాయలు పంటకు పెట్టుబడి సాయం అందిస్తున్నామని ధరణి పేరుతో గత ప్రభుత్వం భూస్వామ్య వ్యవస్థను పెంచిపోషించి రైతన్నను ఇబ్బందులకు గురి చేసింది.ప్రజా ప్రభుత్వం ధరణి పోర్టల్ రద్దు చేసి భూ భారతి చట్టం తెచ్చి సాగు రైతులకు హక్కులు కల్పించింది.అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు కూడా కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడింది. ఎకరానికి పది వేల చొప్పున పంట నష్టపరిహారం ఇస్తున్నాం.కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల పార్టీ అని, గత తొమ్మిది రోజుల నుండి తొమ్మిది వేల కోట్ల రూపాయలు కోటి నలభై తొమ్మిది లక్షల ఎకరాలకు పైగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి అని, ఖరీఫ్ సీజన్ పెట్టుబడి కోసం రైతుల పెద్దన్నలా రేవంత్ రెడ్డి నిలబడినందుకు,రైతుల అభివృద్ధికి అనుక్షణం ఆలోచిస్తూ రైతులకు అండగా నిలబడుతున్న పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెజ్జూరీ శ్రీనివాస్,ముక్తీ రామస్వామి,తుమ్మల మల్లేష్ ,భూషబోయిన రవి కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కాక రాజేందర్,వాసం శ్రావణ్ ,జైపాల్ రెడ్డి,ఎనగంటి నరేష్,జైపాల్ రెడ్డి,రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గాగుజ్జల ప్రేమ్ కుమార్



భూపాలపల్లి టౌన్ జూన్ 25 మేజర్ న్యూస్ సూర్య: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఆర్మూర్ లో జరిగిన ఏబీవీపీ తెలంగాణ ప్రాంత అభ్యాస వర్గ లో నూతనంగా భూపాలపల్లికి చెందిన గుజ్జల ప్రేమ్ కుమార్ ను జిల్లా కన్వీనర్ గా నియమిస్తూ ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు డా ' జాన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గుజ్జల ప్రేమ్ కుమార్ గతం లో విద్యారంగ సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించి విద్యార్థుల సమస్యల పరిష్కరించడంలో కృషి చేశారని అన్నారు.రాబోయే రోజుల్లో విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ని సంస్థాగతంగా పటిష్టం చేస్తూ విద్యారంగ సమస్యలపై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆశిస్తూ బాధ్యతలను గుజ్జల ప్రేమ్ కుమార్ కు నమ్మకంతో అప్పగించామని అన్నారు.నూతనంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ గా ఎన్నికైన గుజ్జల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ₹ నాపై నమ్మకం ఉంచి బాధ్యతలిచ్చినందుకు రాబోయే రోజుల్లో అనేక ఉద్యమాలు నిర్వహించి సంస్థాగతంగా జిల్లాలో ఏబీవీపీని బలోపేతం చేస్తూ విద్యార్థి పరిషత్ ను ముందుకు తీసుకెళ్తానని అన్నారు నాకు సహకరించిన ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా జాన్ రెడ్డికి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు లకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సందర్భంగా సాయి,బంటీ విఘ్నేష్ తదితరులు అభినందనలు తెలిపారు.



## విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**- వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప**

**మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థుల ప్రతిజ్ఞ**



వర్ధన్నపేట జూన్ 24 మేజర్ న్యూస్ సూర్య:యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాగా చదువుకోవాలని వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప సూచించారు. ఈ నెల 26న అంతర్జాతీయ డ్రగ్స్ రహిత దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నా, విక్రయించినట్లు తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని, అప్పుడే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందన్నారు.గంజాయి, డ్రగ్స్, గుట్కా, ధూమపానం, ఆన్ లైన్ బెట్టింగ్ మోసాలు బారిన పడవద్దని,సెల్ ఫోన్ కు ఎక్కువ అడిక్ట్ కావద్దని సూచించారు.యువత సైబర్ మోసాల బారిన పడవద్దని, ఏదైనా మోసం జరిగితే వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930కి కాల్ చేయాలని తెలిపారు. గంజాయి,గుట్కా, డ్రగ్స్,మత్తు పదార్థాలకు,మాదక ద్రవ్యాలకు, దూమపానంకు దూరంగా ఉంటామని కాలేజీ,హై స్కూల్ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్ కుమార్, ఎన్సిసి ఆఫీసర్ ఎన్ మనుజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు కుమారస్వామి, దేవయ్య, రోహిణి, అశోక్, ఫిజికల్ డైరెక్టర్ కుమారస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేత



గీసుగొండ జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని విశ్వనాధపురం గ్రామానికి చెందిన బాగాతి సాంబయ్య ఇల్లు కాలిపోయిన విషయం తెలుసుకున్న ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని పంపగా కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి,వీరగొని రాజ్ కుమార్,రడం భరత్ కుమార్ బాధిత కుటుంబానికి అందచేశారు.అలాగే విశ్వనాధపురం,సూర్య తండా గ్రామానికి చెందిన బొజ్జ యాకమ్మ,బాగాతి మహేందర్,ఆంగోతు దస్రు ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించగా వారి కుటుంబాలకు ఒక్కకొక్కరికి రూ.5వేల చొప్పున 15వేలు అందచేశారు.

## కార్యాలయాల నిర్మాణ పనుల

# త్వరితగతిన పూర్తి చేయాలి

**మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్, జూన్25,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో 26కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సమీకృత డివిజనల్ లేవల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన శిలాఫలాకాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తొందరగా పనులు ప్రారంభించి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో డిఎస్ వెంకన్న, తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడివో విజయశ్రీ,ఆర్ అండ్ బీ ఈఈ శ్రీధర్,డిఈ సతీష్ కుమార్, మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,పీఏసీఎస్ ఛైర్మెన్ దూదిపాల నరేందర్ రెడ్డి, చిల్పూర్ గుట్ట ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు, పురుమాని రజాక్ యాదవ్, మాజీ మార్కెట్ వైస్ ఛైర్మన్ ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి,జిల్లా నాయకులు బెలిదె వెంకన్న,అంబటి కిషన్ రాజు, పోలేపెల్లి రంజిత్ రెడ్డి,నాగరబోయిన యాదగిరి, సింగపురం వెంకటయ్య గట్టు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విలేకరి పై దాడికి జిల్లా వ్యాప్తంగా నిరసన సెగలు

**దాడి చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్**



ములుగు, సూర్యప్రతినిధి జూలై 25 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా తాడువాయి ఆంధ్రజ్యోతి విలేఖరి శ్రీకాంత్ రెడ్డి పై జరిగిన దాడికి నిరసనగా బుధవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. జర్నలిస్టుల ఆందోళనకు భారతీయ జనతా పార్టీ, బిఆర్ఎస్ పార్టీ, సిపిఎం పార్టీలు సైతం మద్దతు పలికాయి. వృత్తిపరమైన ఒత్తిడిలో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ క్రమంలో నిజాలు రాస్తున్న పాత్రికేయులపై దాడులకు దిగడం ఎంతవరకు సమంజసం అంటూ జర్నలిస్టులు ఆందోళన బాట పట్టారు. జిల్లా వ్యాప్తంగా అన్ని తహసిల్దార్ కార్యాలయంలో దాడికి నిరసనగా నిందితులపై చర్యలు చేపట్టాలంటూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఏటూరునాగారంలో ఏఎస్పి శివం ఉపాధ్యాయకు, మంగపేటలో తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలో సైతం యూనియన్లకు అతీతంగా జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టు హక్కులను పరిరక్షించాలని ఈ సందర్భంగా అధికారులు వేడుకున్నారు.





## ఆంధ్ర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన కల్వల పాఠశాల విద్యార్థిని వెన్నెల విద్యార్థినిని అభినందించిన హెచ్‌ఎం బండారు నరేందర్



కేసముద్రం, జూన్ 25: కల్వల జడ్పీ హైస్కూల్ విద్యార్థిని,పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో స్కూల్ సెకండ్ టాపర్ యాసారపు వెన్నెల ఆంధ్ర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ తెలిపారు. బుధవారం పాఠశాల హెచ్‌ఎం బండారు నరేందర్ మాట్లాడు తూ..10వ తరగతి వార్షిక పరీక్షలలో 567 మార్కులు సాధించిన వెన్నెల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జూన్ 23న ప్రకటించిన ట్రిపుల్ ఐటీ జాబితాలో ఒంగోలు క్యాంపస్ కు ఎంపికైనట్లు తెలిపారు. ప్రాథమిక స్థాయి నుండి 10వ, తరగతి వరకు కల్వల పాఠశాలలో చదివిన వెన్నెల ట్రిపుల్ ఐటీ సీటు సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ హర్షం వ్యక్తం చేయడంతో పాటు విద్యార్థిని వెన్నెలను అభినందించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం రాచకొండ ఏకాంబరం, తండా సదానందం, వి నాగేందర్, రాగి భిక్షపతి, ఎం.యాకాంబరం,బి బాలశివరెడ్డి,వి.రాజేంద్ర చారి, కే. రాములు, మార్గం శ్రీనివాస్, కే పార్వతి, ఎండి జుబేర్ అలీ, ఒడపల్లి రాము, ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్, జి నాగరాజు, ఏ లింగయ్య విద్యార్థినిని అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడం అదృష్టంగా భావించాలి

**జే ఎన్ యు అసోసియేట్ ప్రొఫెసర్, తాళ్లపల్లి మహేందర్**



మహబూబాబాద్ టౌన్ జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ మండలం లోని ప్రాథమికోన్నత పాఠశాల వేమునూర్ పూర్వ విద్యార్థి జవహర్ లాల్ నెహ్రూ అసోసియేట్ ప్రొఫెసర్ తాళ్లపల్లి మహేందర్ వేమునూరు పాఠశాలను బుధవారం సందర్శించారు. ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నవోదయఎంట్రన్స్ స్టడీ మెటీరియల్ ను అందచేశారు. పాఠశాలకు ప్రింటర్ అందజేస్తామని చెప్పారు.విద్యార్థుల తో మాట్లాడుతూ నేను కూడా ఇదే పాఠశాలలో చదువుకున్నాని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు సృజనాత్మకత ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఎంతో మంది గొప్పవారు అయ్యారని, ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం అదృష్టం గా భావించాలన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి ఉపేందర్ మాట్లాడుతూ తాళ్లపల్లి మహేందర్ ఈ పాఠశాలలో చదువుకొని దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ప్రముఖ జె ఎన్ యు యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ స్థాయికి ఎదగడం గ్రామానికి గర్వకారణమని అన్నారు. ఇలాంటి వ్యక్తులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. మహేందర్ వారు చదువుకున్న పాఠశాల విద్యార్థులకు నవోదయ పుస్తకాలు అందజేయడం, ప్రింటర్ ఇస్తారని హామీ ఇవ్వడము పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. వీరు గతంలోపాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారని తెలిపారు అభివృద్ధికి సహకరిస్తున్న మహేందర్ ఈ సందర్భంగాకృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, వెంకటేశ్వర్లు, అశ్విని,సుచరిత, విద్యార్థులుపాల్గొన్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ కాలేరు యాదగిరి...





## విద్యార్థుల నమోదు మరింత పెంచాలని పిలుపు వెంక్య తండాలో విద్యార్థుల స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహణ

కేసముద్రం జూన్ 25: కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి బుధవారం మండలం లోని యుపీఎస్ అన్నారం, ఎంపీపీఎస్ ధర్మారం తండ, ఎంపీపీఎస్ తాళ్ల పూసపల్లి పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్నారం పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం మరింత పెంచేందు కు ఎంఈఓ కాలేరు యాదగిరి తొలుత అన్నారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు బత్తుల శ్రీధర్, ఉపాధ్యాయులతో కలిసి ఉదయం 8.00 గంటలకు గ్రామ శివారులోని వెంక్య తండాకు వెళ్లి ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్న పిల్లల తల్లిదండ్రులను కలిసి సమావేశపరిచి, ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనంతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించబడ తాయని తెలిపారు. సకల సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించి ప్రైవేటు పాఠశాలల ఆర్థిక దోపిడి నుండి రక్షించుకోవాలని ఎంఈఓ కాలేరు యాదగిరి తల్లిదండ్రులను కోరగా అందుకు తల్లిదండ్రులు మద్దతు పలికి ప్రభుత్వ పాఠశాలకే పిల్లలను పంపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంఈఓ కాలేరు యాదగిరి యుపిఎస్ అన్నారం, ఎంపీపీఎస్ ధర్మారం తండ,తాళ్లపూసపల్లి పాఠశాలలను తనిఖీ చేసి వివిధ రికార్డులు,బడిబాట కార్యక్రమాల నివేదికలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు బత్తుల శ్రీధర్, నాగనబోయిన వెంకటేశ్వర్లు,బి.ప్రమీల, ఉపాధ్యాయులు శ్రీనివాస శర్మ, భద్రయ్య, సోనీ, సత్యనారాయణ, రత్నకుమారి, దీపిక,డి. విజయ్ కుమార్, రణదీప్, రవి తదితరులు పాల్గొన్నారు

## వందలాది మంది వామపక్ష పార్టీ నేతల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలి

**- బిఆర్ఎస్ హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి.**

**బి విజయ సారథి, సాదుల శ్రీనివాస్.**

**ఆర్టీసీ ఉద్యమ కేసులో భాగంగా కోర్టుకు హాజరైన వామపక్ష నేతలు ఆర్టీసీ కార్మికులు**



మహబూబాబాద్ టౌన్ జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య)నాడు ఆర్టీసీ కార్మికులు వామపక్ష పార్టీలు చేసిన ఉద్యమంలో భాగంగా బుధవారం కోర్టు కు హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారది రెడ్డి, జగ్గన్న,పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, సమ్మెట రాజమౌళి, నాగయ్య, శ్రీలత, రమాదేవి హాజరయ్యారు.ఈ సందర్భంగా బి. విజయ సారధి, సాదుల శ్రీనివాస్ లు మాట్లాడుతూ నాడు ఉద్యమ కారులపై అక్రమంగా కెసిఆర్ పెట్టిన అక్రమ కేసులను కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపి అక్రమ కేసులు ఎత్తి వేయాలని అన్నారు, నాడు కెసిఆర్ నియంత్రత్వ పాలన వలన ఆర్టీసీ కార్మికులు చనిపోయారు అన్నారు, వందలాది మంది వామపక్ష పార్టీ నేతల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలన్నారు.

## శ్రీ సోమేశ్వర్ ఆలయంలో వరంగల్ సీపీ పూజలు



పాలకుర్తి జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సీపీ సన్ ప్రీత్ సింగ్ ను ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి, ప్రసాదం అందజేశారు. సీపీ వెంట జనగాం వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబాటి నర్సయ్య, పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐ దూలం పవన్ కుమార్,ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.
## -సూరం సుధాకర్ రెడ్డి.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 25.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని బయ్యారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి అన్నారు. రైతు భరోసా పేరుతో రైతులకు అందించే పెట్టుబడి సాయాన్ని ఎకరానికి ఏడాదికి 12,000 చొప్పున అందించే లక్ష్యంతో ప్రస్తుత వానకాలం సీజన్ కు వ్యవసాయ భూములపై ఎలాంటి నిర్దిష్ట గరిష్ట పరిమితి లేకుండా తొమ్మిది రోజుల్లోనే 9,000 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాలో జమ చేసినందుకు సియం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని,రైతులకు క్వింటకు 500 బోనస్, అదే విధంగా రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడంతో పాటు భూభారతి చట్టం (ఆర్ఓఆర్ 2025) చట్టం అమలులో భాగంగా భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించిందన్నారు.

## గొల్ల కురుమలు ఐక్యతగా ఉంటూ అన్ని రంగాల్లో రాణించాలి
## జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు మోటి దేవేందర్
## గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
## అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా భూమాండ్ల కుమార్, జక్కుల గంగరాజు



దేవరుప్పుల జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య):గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) దేవరుప్పుల మండల నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా భూమాండ్ల కుమార్, జక్కుల గంగరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు మోటి దేవేందర్ తెలిపారు. జిఎంపిఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక బుధవారం మండలంలోని కామారెడ్డిగూడెం బీరప్ప ఆలయ ప్రాంగణంలో భూమాండ్ల కుమార్ అధ్యక్షతన జరిగింది. జిఎంపిఎస్ మండల నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా వరె ఎల్లయ్య కార్యవర్గ సభ్యులుగా ఎల్లబోయిన బిక్షపతి మహేష్ కంచర్ల సోమయ్య కెమిడి మహేష్ జంపన్న అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలకు గొర్రెలు పంపిణీ చేయాలని, గొర్రెలు, మేకల పశుగ్రాసం కోసం ప్రతి గ్రామంలో సొసైటీకి 10 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన గొల్ల, కురుమలకు వృద్ధాప్య పెన్షన్ అందించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన గొల్ల కురుమలకు రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలన్నారు. గొల్ల కురుమలు ఐక్యతగా ఉంటూ అన్ని రంగాలలో రాణించాలని, త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలలో సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. మండల నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మరింత బాధ్యత పెరిగిందని, గొర్రెల, మేకల పెంపకందారుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామని తెలిపారు. తమ ఎన్నికలకు సహకరించిన గొర్రెల, మేకల పెంపకందారుల జిల్లా కమిటీ, మండల కమిటీ సభ్యులకు, గొర్ల కాపరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిగర్ యాదగిరి మరాటి మల్లేష్ దూదిమెట్ల సోమలింగం గొల్ల కురుమలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రాపురంలో పోలీసుల కార్డెన్ సెర్చ్.





## -పలువురి పై కేసు నమోదు
## -ఎస్సై తిరుపతి.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 25.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారంగా డిఎస్పి తిరుపతి రావు ,సిఐ రవికుమార్ సూచనల మేరకు బుధవారం ఉదయం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.చట్ట విరుద్ధంగా 7000 రూపాయలు విలువ గల మద్యం,5000 రూపాయల విలువ గల గుట్కా పాకెట్స్,10 లీటర్లు గుడుంబా,500 లీటర్లు బెల్లం పానకం పట్టుకొని నలుగురి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. సరైన పత్రాలు లేని 20 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని,ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, గురించి గ్రామస్థులకు అవగాహనా కల్పించి ప్రభుత్వ నిషేధిత గుడుంబా, గంజాయి,గుట్కా, నల్లబెల్లం,గుడుంబా తయారీ పై దూరంగా ఉండాలని స్థానికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఆర్ఎస్ఐ పుల్లారావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ





పాలకుర్తి జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ అన్న ప్రసాదం దాతలుగా మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజు,చెన్నూరి వెంకటేశ్వర్లు,మంతెన విద్యాసాగర్, పూస్కూరి రాము, ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని,అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది.అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని,అదేవిదంగా అన్నదానం స్వీకరించిన వారి ఆశీర్వాదాలు మన జీవితంలో సానుకూలతను తీసుకువస్తాయి.అన్నదానం ద్వారా, ఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని వారన్నారు ప్రతి నెల అమావాస్య రోజు పాలకుర్తి మండల కేంద్రంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వారన్నారు.అదేవిదంగా పాలకుర్తి మండల కేంద్రంలో ఉన్న శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు భక్తులు ఇమ్మడి అశోక్ వీరమణి మరియు చారగొండ్ల రవి కుమార్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,చెన్నూరి దిలీప్,ఆవిరేనేని పోతన రావు,అల్లాడి వాసవి,వనమాల శ్రీనివాస్, కండె సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా పరిరక్షణ కమిటీ ధర్నాను విజయవంతం చేయండి



పాలకుర్తి జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య)ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసే విధానాలకు వ్యతిరేకంగా జూన్ 27వ తేదీన హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రూపొందించిన కరపత్రాన్ని విద్యా పరిరక్షణ కమిటీనాయకులు ఆవిష్కరించారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య పట్ల నేరపూరిత నిర్లక్ష్యాన్ని వహిస్తూ ప్రైవేటు కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తున్నారని కరపత్రంలో పేర్కొన్నారు .మేనిఫెస్టోలో విద్యా రంగానికి బడ్జెట్లో 15% నిధులు కేటాయిస్తానని చెప్పి గత రెండు బడ్జెట్లలో కేటాయించింది 7.6% మించింది లేదు బడిబాట ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు ఇప్పటికి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాణ్యమైన అందించడంలో విఫలమైంది,పూర్వ ప్రాథమిక విద్యకు ఒక ప్రణాళిక లేదు . ప్రతి తరగతికి ఒక గది ఒక ఉపాధ్యాయ పోస్ట్ ను కేటాయిస్తూ సరియైన మౌలిక సదుపాయాలను కల్పించాలి అలాగే విద్యాశాఖలో అనేక అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి ఇలాంటి విద్యారంగంలోని ఈ తిరోగమన మార్పులకు వ్యతిరేకంగా జూన్ 27న తేదీన జరుగుతున్న ధర్నాకు విద్యార్థులు ,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కరపత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జనగామ జిల్లా బాధ్యులు ఎండి షరీఫ్, ఇమ్మడి అశోక్, శేషగిరిరావు మండల బాధ్యులు చిదురాల శ్రీనివాస్ ,పోగు వెంకట నరసయ్య ఎం శ్రీనివాస్ , ఎస్ బుచ్చయ్య ఏ శ్రీనివాసులు,ఎన్ శ్రీనివాస్ ,ఎస్ విజయేందర్ పి విజయ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులకు దాతలు,తల్లిదండ్రుల సహకారం అవసరం





## దాతల సహకారం తో విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ.

## జిల్లా విద్యాధికారి రవీందర్ .

కురవి జూన్ 25,మేజర్ న్యూస్ (సూర్య):ప్రభుత్వ బడులకు దాతలు,విద్యార్థ తల్లిదండ్రుల సహకారం అవసరమని జిల్లా విద్యాధికారి రవీందర్ అన్నారు. బుధవారం ప్రాథమిక పాఠశాల బలపాలలో ప్రధానోపాధ్యాయురాలు తేలుకుంట్ల సునీత అధ్యక్షతన నిర్వహించిన బడి బాట కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి రవీందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే ఉత్తమ బోధన అందుతున్నదని అన్నారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందానికి పలు సూచనలు చేశారు. సబ్జెక్టులలోఇబ్బందులుఉండకూడని,విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యతో పాటు నీతి కథలు,రైమ్స్, చిల్డ్రన్స్ కామిక్స్ బుక్స్ చదివించడం,కమ్యూనికేషన్ స్కిల్స్, మానసిక సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని ప్రాథమిక బలపాల విద్యార్థులను వండర్ కిడ్స్ లా తయారు చేయాలనిఆయన సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యావంతులను పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులను సమన్వయం చేసి, ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేసి విద్యార్థుల సంఖ్యను 42నుండి 96 కు పెంచిన ప్రధానోపాధ్యాయురాలు సునీతను , ఉపాధ్యాయులని ఆయన అభినందించారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుత తల్లిదండ్రులు ప్రభుత్వ బడుల బలోపేతం కోసం ప్రభుత్వ బడులపై ఉన్న మమకారంతో బడి బాటలో పాల్గొని విద్యార్థుల నమోదుకై కృషిని చేసిననామ వెంకటేశ్వర్లు, దైద వెంకటేశ్వర్లు, లోడంగి పరుషలింగం, పత్తేపురపు నాగరాజు, పయ్యావుల వెంకటేశ్వర్లు ఈడిగిరాల విష్ణువర్ధన్, పొన్నం ఉపేందర్, కన్నోజు నవీన్ , బరిగెల ఉమా, చెరుకుపల్లి పద్మ లను సన్మానించారు . అనంతరం నూతన విద్యార్థులు 54 మందికి, ప్రస్తుత విద్యార్థులు 42 మందికి మొత్తం 96 మంది విద్యార్థులకు దాతలు అంబటి వెంకటనారాయణ , దేవులపల్లి నాగేశ్వరరావు నూతన విద్యార్థులకు బ్యాగులు టీ షర్టు,తాడూరి మల్లికార్జున్ 100 భోజనం ప్లేట్లు, మహబూబాబాద్ డిస్టిక్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గండు మురళి,టై,బెల్ట్,ఐడి కార్డ్ , ఐలి సుధాకర్ ల చే 525 నోట్ బుక్స్ పంపిణీనీ డి ఈ ఓ చేతులమీదుగా దాతల సమక్షంలో విద్యార్థిని, విద్యార్థులకు అందజేశారు.ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించిన దాతలను ఆయన సత్కరించారు. కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి వి. బాలాజీ జెడ్పి హెచ్ ఎస్ బలపాల హెచ్ ఏం మధుసూదన్ రెడ్డి లక్ష్మీ తండా హెచ్ఎం షహదాన్వాడి,సి ఆర్ పి ఉమా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం మమత, జ్యోతి, వినోద్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మనల్ని మనమే గొప్పగా తీర్చిదిద్దుకోవాలి.








## చదువు మనల్ని గొప్ప స్థాయి లో ఉంచుతుంది.

## విద్యార్థి దశలోతప్పటడుగులు వేయకండి.

## మత్తు పదర్థాలకు దూరంగా ఉండి బంగారు

## భవిష్యత్తు కుబాటలు వేయండి.

## కొత్తగూడ,ఎస్. ఐ. కుశ కుమార్.

## గంగారం ఎస్.ఐ. రవికుమార్.

కొత్తగూడ,జూన్ 25 (మేజర్ న్యూస్ (సూర్య)విద్యార్థి దశలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే చదువే ఏకైక మార్గం అని కొత్తగూడ ఎస్ఐ కుశ కుమార్, గంగారం ఎస్ ఐ రవికుమార్ అన్నారు. బుధవారం రోజున కొత్తగూడ మండల కేంద్రంలో ని స్పోర్ట్స్ పాఠశాలలో, ఏకలవ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు యాంటీ నార్కోటిక్స్ ఆధ్వర్యంలో ముద్రించబడిన వాల్ పోస్టర్లను సంబంధిత అధ్యాపక బృందంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ లు మాట్లాడుతూ.. చిన్న వయసులోనే అబ్బాయి లు,అమ్మాయిలు మత్తు పదార్థాలకు బానిసలు అయి వారి జీవితాలను పాడుచేసుకుంటున్నారని అన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో గంజాయి కి అలవాటు పడి చదువు ను వదిలేసి పని లేకుండా రోజంతా మత్తులోనే ఉంటూ మత్తే ప్రపంచంగా జీవిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో చాలా మంది తల్లితండ్రులు వారి పిల్లల పరిస్థితిని చూసి మాకు చావే శరణ్యం అన్నవిధంగా గుండెలు బాదుకుంటున్నారన్నారు. మత్తులో యువతి యువకులు ఎంతటి దారుణానికైన తెగిస్తున్నారని మత్తు పదార్థాలతో చిన్న వయసులోనే ప్రాణాలను వదులుతున్నారని పేర్కొన్నారు. పంజాబ్ రాష్ట్రం మత్తు పదార్థాల వల్ల ఎంతో గోసపడుతుందని అలాంటి పరిస్థితులు మన రాష్ట్రం లో రావొద్దు అని తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ రహిత రాష్ట్రంగా నిర్మాణం కావాలని ముందడుగు వేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నార్కోటిక్ టీఎస్ ల్యాబ్ అనే ఒక సంస్థను ఏర్పాటు చేసి డ్రగ్స్ నిర్మూలన పై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.సరదా కోసం మాదకద్రవ్యాలు తీసుకుంటే నష్టం తప్పదని ఇలాంటి సరదాలు వద్దని సూచించారు. మాదకద్రవ్యాలు సేవించిన కలిగి ఉన్న చట్ట ప్రకారం నేరమని విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యాసభ్యసించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కష్టపడి చదివిన వారు ఉన్నత శిఖరాలో అధిరోహించి వారి జీవితకాలం సుఖసంతోషాలతో ఆనందంగా గడుపుతా రన్నారు. చెడు వ్యసనాలకు బానిసలే చదవకుండా సంతోషంగా ఉన్నామని ఊహించుకుంటే జీవితమంతా కష్టాలు శ్రమతో గడపవలసి ఉంటుందన్నారు. మాదకద్రవ్యాలు సేవించిన కలిగి ఉన్న చట్ట ప్రకారం కోర్టు శిక్షిస్తుందని తెలిపారు. గ్రామాలలో, గంజాయి దిగుమతి చేస్తున్నట్లుగా కాని సేవిస్తున్నట్లుగా కాని అనుమానం కలిగితే 100 కు ఫోన్ చేయాలని, లేదా తెలిసిన పోలీస్ ఆఫీసర్ కి సమాచారం అందించి డ్రగ్స్ నిర్మూలన లో మీ వంతు పాత్ర పోషించాలని వారు కోరారు.

## కోమటిరెడ్డి కి వినతిపత్రం అందజేత



తరిగొప్పుల జూన్ 25 మేజర్ న్యూస్ సూర్య మాజీ చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జుల సుధాకర్ రెడ్డి హైదరాబాదులోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నీ నివాసంలో బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి. జనగామ జిల్లా లోని వడ్లకొండ, గానుగుపాడు మధ్యలో గతంలో కురిసిన వర్షాలకు రోడ్డు మొత్తం వరద ఉధృతికి కొట్టుకుపోయిందని ఎంతో వాహనాదారులకు చాలా రోజులుగా పనులు అసంపూర్తిగా ఉండడంతో పాదాచారులకు వాహనాదారులకు ప్రతి ఒక్కరికి ఇబ్బందులు తప్పడం లేదంటూ సుధాకర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు అసంపూర్తిగా వదిలేసిన బ్రిడ్జి నిర్మానం పనులు వెంటనే చేపట్టాలని రోడ్డును అందుబాటులోకి తేవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగానే వారు. వెంటనే స్పందించి ఆర్ ఎన్ బీ చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్ ఫోన్ చేసి.. పెండింగ్ లో ఉన్న నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు.అడగగానే సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సుధాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

## 100 ఫీట్ల రోడ్డు వద్దు... 60 ఫీట్ల రోడ్డు ముద్దు..
## అభివృద్ధికి అడ్డుకాము..
## మా బాధను అర్థం చేసుకోండి..
## రోడ్డు విస్తరణతో నష్టపోతున్న బాధితుల ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ...





కేసముద్రం,జూన్ 25: 100 ఫీట్ల రోడ్డు వద్దు.. 60 ఫీట్ల రోడ్డు ముద్దు.., అభివృద్ధికి అడ్డుకాము.. మా బాధను అర్థం చేసుకోండి.. అంటూ రోడ్డు వెడల్పు తో నష్టపోనున్న చిరు వ్యాపారులు,ఇండ్లు కోల్పోతున్న బాధిత కుటుంబాల సభ్యులు బుధవారం మున్సిపల్ కేంద్రంలోని పూలే సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ వారితో మమేకమై నిరసన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. 100 ఫీట్ల రోడ్డు ఏర్పాటు చేయడం పట్ల రెక్కాడితే కాని డొక్కాడని చిరు వ్యాపారులు వీధిన పడే ప్రమాదం నెలకొందని అన్నారు. ఎంతోమంది నిరుపేదలు తమ ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులు అవుతున్నారని, ఆయా కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. 100 ఫీట్ల రోడ్డు, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని, 60 ఫీట్ల రోడ్డు ఏర్పాటు చేస్తే అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. 100 ఫీట్ల రోడ్డు ఏర్పాటు చేస్తే నిర్వాసితులతో కలిసి అడ్డుకుంటామని బట్టు శ్రీనివాస్ అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి 60 ఫీట్ల రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, రోడ్డు వెడల్పుతో నష్టపోనున్న బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. తమ గోడు వినిపించు కోకుండా రోడ్డు వెడల్పు 100 ఫీట్లు చేపడితే నిర్వాసితులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని బట్టు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు విస్తరణతో నష్టపోతున్న పలువురు చిరు వ్యాపారులు, నిరాశ్రయులు కానున్న కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# విద్యా సామర్ధ్యాలను మెరుగుపరచాలి



### - ఎంఈఓ శ్రీదేవి

దంతాలపల్లి జూన్25 (సూర్య న్యూస్): బుధవారం నాడు దంతాలపల్లి హై స్కూల్ నందు మండల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో పాఠశాల అభివృద్ధి విద్య సామర్థ్యల పెంపు ఇతర అంశాల పై చర్చించడం జరిగింది. విద్య సామర్థ్యం పెంపుకు ఉపాధ్యాయులు తగు ప్రణాళికలతో కృషి చేయాలనీ, పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేయడంలో ప్రధానోపాధ్యాయులు ముందు ఉండాలని ఎంఈఒ శ్రీదేవి అన్నారు.

కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ్ రెడ్డి మాట్లాడుతు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. దాట్ల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య మాట్లాడుతూ తల్లి తండ్రులని తరుచూ కలవాలని ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, ఎమ్మార్సీసిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత



కేసముద్రం,జూన్ 25: భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ హనన దినం (సంవిధాన్ హత్య దివస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, లాంగ్ లీవ్ డెమోక్రసీ వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ..25 జూన్ 1975న అప్పటి ప్రధాని దివంగత ఇందిరాగాంధీ దేశంలో తన అధికారాన్ని కాపాడుకోవడం కోసం న్యాయస్థానం ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఎమర్జెన్సీ విధించి అనేక నల్ల చట్టాలు తీసుకొచ్చి ప్రజలను హింసించి దేశం మొత్తాన్ని జైలుగా మార్చారని ఆరోపించారు. దేశంలో అత్యవసర పరిస్థితిని విధించడం ద్వారా మన ప్రజా స్వామ్యంను ఖూనీ చేశారని ఆరోపించారు.

చట్టాలను గౌరవిద్దాం, రాజ్యాంగాన్ని కాపాడు కుందాం,దేశాన్ని ప్రేమిద్దాం,సంఘటితంగా ఉందాం, అంతర్గత, బహిర్గత శత్రువులను ఎదుర్కొందాం, భారతమాతకు వందనమందాం అని రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడు రడం వెంకన్న, సహాయ కార్యదర్శి రామడుగు వెంకటాచారి, మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వరచారి, బోనగిరి ఉపేందర్,గాంతి వెంకట్ రెడ్డి,కోశాధికారి లెంకలపల్లి శ్రీనివాస్, నాయకులు జుజ్జూరు వీరభద్రచారి,బొల్లోజు వీరన్న , సింగంశెట్టి మధుకర్, కసూజు కృష్ణమాచారి,వేం సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ మృతి



కేసముద్రం, జూన్ 25: కేసముద్రం మండలం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన జల్లి బాబు అనే వ్యక్తి క్రిమి సంహారక మందు సేవించి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ మురళీధర్ రాజు తెలిపారు. ఎస్ఐ మురళీధర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుని భార్య నిర్మల ఇటీవల క్రిమిసంహారక మందు సేవించి మృతి చెందగా అప్పటినుండి మృతురాలి భర్త జల్లి బాబు తాగుడికి బానిసై, జీవితంపై విరక్తి చెంది మంగళవారం క్రిమిసంహారకమందు సేవించాడు. చికిత్స నిమిత్తం వెంటనే రాజును మహబూబాబాద్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమార్తె మధుప్రియ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మురళీధర్ రాజు తెలిపారు

## టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి నియామక పత్రం అందుకున్న లాకావత్ ధన్వంతి



దేవరుప్పుల జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య):హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో మంగళవారం జరిగిన టీపీసీసీ పీఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్ష పదవి నియామక పత్రాన్ని అందుకున్న ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి లాకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ధన్వంతి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి టీపీసీసీ ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. కాంగ్రెస్ ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

## కొత్తకొండ ఆలయంలో భక్తిశ్రద్ధలతో అమావాస్య చండీ హోమం



భీమదేవరపల్లి, జూన్ 25(మేజర్ న్యూస్ సూర్య):ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో బుధవారం అమావాస్య చండీ హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలోని భద్రకాళి అమ్మవారిని మేళతాళాల నడుమ యాగశాలకు తీసుకువచ్చి వేద మంత్రోచ్చరణలతో చండీ హోమం నిర్వహించారు. హోమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూల విరాట్ కు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణాహుతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమావాస్య చండీ హోమంలో పాల్గొనడం ద్వారా ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు, చెడు చర్యల నుంచి విముక్తి పొందుతారని ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య తెలిపారు. ఇందులో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ, ఆలయ ఈవో కిషన్ రావు, అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, రమేష్, సందీప్, వినయ్ శర్మ, శివకుమార్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై దాడిలో అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం పట్టివేత



ఇనుగుర్తి, జూన్ 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో గల 31074041 చౌక ధరల దుకాణంపై బుధవారం సివిల్ సప్లై అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించగా ఆన్లైన్ స్టాక్ రికార్డు కంటే 17.95 క్వింటాల బియ్యం అదనంగా ఉన్నట్టు గుర్తించి స్టాక్ ను సీజ్ చేసి, రేషన్ షాప్ డీలర్ మాటూరి మయూరి పై తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఆర్డర్ 2016 నిత్య అవసరాల సరుకుల చట్టం ప్రకారం 6ఏ కేసును నమోదు చేసి సదరు షాపును మధుసూదన్ రెడ్డి అనే రేషన్ డీలర్ కు తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించారు. ఈ దాడుల్లో జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్,సత్యనారాయణ, రమేష్ లు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించిన మడికొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషన్






కాజీపేట జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలంలోని మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయోధ్య పురం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మడికొండ గ్రామ కేంద్రం వరకు యువత మొత్తం పానీయాలకు బానిసలు కావద్దని అవగాహన ర్యాలీ ని నిర్వహించడం జరిగింది. ఈ డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ మడికొండ చౌరస్తా నుండి ఎన్ ఎమ్ ఆర్ నగర్ మీదుగా గ్రామ యువకులు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కార్మికులతో కలిసి డ్రగ్స్ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ మరియు రోడ్ షో ను నిర్వహించి, పాన్, గుట్కా, తంబాకు, సిగరెట్, మద్యం, మాదక ద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళాము అని యువతతో ప్రామిస్ (వాగ్దానం) చేయించిన మడికొండ సీఐ కిషన్. ఈ కార్యక్రమంలో మడికొండ సీఐ కిషన్ ఎసిపి చంద్రమౌళి హెడ్ కానిస్టేబుల్ మోహన్రావు హెడ్ కానిస్టేబుల్ జి జయరాజు కానిస్టేబుల్ వాసు ఇతర పోలీస్ సిబ్బంది మరియు మడికొండ గ్రామ యువకులు పాల్గొన్నారు.

# మట్టి రవాణా చేసిన వాహనాలపై కేసు నమోదు




### జాలకుంటలో తవ్వకాలపై ఇరిగేషన్ శాఖ ఫిర్యాదు

భీమదేవరపల్లి, జూన్ 25(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామ శివారులోని జాలకుంటలో అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టిన వాహనాలపై ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు బుధవారం కేసు నమోదు చేశారు. అనుమతులు లేకుండా జాలకుంటలో తవ్వకాలు చేపట్టి గత కొన్ని రోజులుగా మట్టిని రవాణా చేసిన విషయంలో బుధవారం ఇరిగేషన్ శాఖ అధికారులు ముల్కనూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మట్టిని తవ్వి, అక్రమంగా రవాణా చేసిన డిబిఎల్ కంపెనీకి చెందిన రెండు హిటాచీ లు, ఆరు టిప్పర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయిబాబు వెల్లడించారు.

# ఎన్ఐటి వరంగల్ లో కెమికల్, ఎనర్జీ ,ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ (ఐ.ఎన్.సి.ఇ.ఇ.ఇ 2025)లో కొత్త సరిహద్దుల పై 4వ అంతర్జాతీయ సదస్సు





కాజీపేట జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలంలోని ఎన్ఐటి డబ్ల్యూ లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజనీరింగ్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) వరంగల్ 4వ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ ఆన్ న్యూ ఫ్రాంటియర్స్ ఇన్ కెమికల్, ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ (ఐ.ఎన్.సి.ఇ.ఇ.ఇ 2025) జూన్ 25, 26. 2025 తేదీలలో విజయవంతంగా నిర్వహించదలచింది. ఈ రెండు రోజుల సదస్సు విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు మరియు పరిశోధకుల రంగాలలో అభివృద్ధి చెందడానికి ప్రపంచ వేదికగా ఉపయోగపడింది. శక్తి వ్యవస్థలు, అధునాతన రసాయన ప్రక్రియలు మరియు పర్యావరణ సాంకేతికతలు. కెనడాలోని సస్కట్చేవాన్ విశ్వవిద్యాలయానికి చెందిన కెమికల్ అండ్ బయోలాజికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ : ప్రొఫెసర్ అజయ్ కె. దలై ముఖ్య అతిథిగా హాజరైన విశిష్ట అతిథులు, అమెరికాలోని పెన్ స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శర్మ వి. పిసుపాటి, హాన్. అతిథిగా హాజరయ్యారు. ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ మరియు ఈవెంట్ యొక్క ముఖ్య పోషకుడు ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ఈ సమావేశంలో ప్రసంగించారు, ప్రపంచ ఇంధనం మరియు పర్యావరణ సవాళ్లను పరిష్కరించడంలో ఇంటర్ డిసిప్లినరీ పరిశోధన యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రారంభోత్సవంలో కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి మరియు ఐ.ఎన్.సి.ఇ.ఇ.ఇ 2025 కన్వీనర్ ప్రొఫెసర్ విద్యాసాగర్ శిలాపురం, కాన్ఫరెన్స్ కోఆర్డినేటర్లు – డా. మనోహర్ కాకనూరి, డాక్టర్ అంజనా పి.ఎ., శ్రీ. నరేష్ కుమార్ తోట, మరియు డాక్టర్. పి. సంపత్ కుమార్ ప్రసంగించారు. ప్రారంభోత్సవ వేడుకలో, విభిన్న సాంకేతిక పత్రాలు మరియు పరిశోధనా సహకారాలను ప్రదర్శిస్తూ, సమావేశ కార్యక్రమాలు అధికారికంగా విడుదల చేయడమైనది. సాంకేతిక సెషన్‌లు ప్రారంభమైన తరువాత వారి ఉనికి మరియు మద్దతు కోసం ప్రముఖులను ఘనంగా సత్కరించారు. సుస్థిర ఇంధన సాంకేతికతలు, వ్యర్థాల నిర్వహణ, రసాయన ప్రక్రియల తీవ్రత మరియు వాతావరణాన్ని తట్టుకోలేని పర్యావరణ ఇంజనీరింగ్‌పై దృష్టి సారించే అనేక నేపథ్య ట్రాక్‌లలో కీలక చర్చలు, పేపర్ ప్రజెంటేషన్‌లు మరియు ఇంటరాక్టివ్ సెషన్‌ల ద్వారా భారతదేశం మరియు విదేశాల నుండి సుమారుగా 200 మందికి పైగా పరిశోధకులు ఉత్సాహంగా ఈ సదస్సులు పాల్గొనడం జరిగింది.

# మత్తుతో యువత బంగారు భవిష్యత్తుకు ముప్పు...







## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన... విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించిన - షీ టీం సిబ్బంది.

మహబూబాబాద్ జూన్ 25మేజర్ న్యూస్ (సూర్య) డ్రగ్స్ నియంత్రణ వారోత్సవాలలో భాగంగా బుధవారం మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసరంగా మహబూబాబాద్ లోనిప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమంను మహబూబాబాద్ షీ టీం ఎస్సై సునంద నిర్వహించారు.మత్తు పదార్థాలతో విద్యార్థుల,యువత బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటుందని ఈ డ్రగ్స్ నివారణ వారోత్సవంలో భాగంగా మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు మొబైల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, చదువు పై శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు జిల్లా ఎస్పీ సూచన మేరకు పెయింటింగ్ కాంపిటీషన్ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఆపద సమయంలో డయల్ 100 కు కాల్ చేయాడం ద్వారా పోలీస్ సహాయం పొందవచ్చని సూచించారు.రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు.రాష్ట్ర పోలీసు వ్యవస్థ స్పెషల్ ఫోర్సులను ఏర్పాటుచేసి ఇటువంటి మాదక ద్రవ్యాల రవాణా,వినియోగం,సాగు మొదలగున వాటిపై ప్రత్యేక నిగా ఉంచుతుందనీ, ఈ కేసుల్లో ఉన్నవారికి శిక్షలు పడేలా అధికారులు చర్యలు చేపడుతున్నారన్నారు.ఇటువంటి కేసుల్లో నిందితులకు 10 నుండి 20 సంవత్సరాలు జైలు శిక్ష, జరిమానా విధించడం జరుగుతుందనీ తెలిపారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులని వదిలేసి, సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారనీ,ఒకసారి దీనికి బానిస అయిన తర్వాత ఈ మాదక ద్రవ్యాలను సంపాదించ డానికి, ఎలాంటి అకృత్యాలను చేయడానికి అయినా వెనకాడరన్నారు. విద్యార్థులందరూ ఇటువంటి మాదకద్రవ్యాల సేవనం ఉచ్చులో పడకుండా తమ భవిష్యత్తును సక్రమ మార్గంలో నడిపించే చదువు పైన దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అందుకోవాలని సూచించారు.గంజాయి,డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను ఎవరైనా మీ పరిసర ప్రాంతాల్లో వినియోగించిన, రవాణా చేసిన, ఉత్పత్తి చేసిన, ఇతరులను సేవించమని ప్రేరేపించిన అట్టి సమాచారాన్ని పోలీసులకి తెలపడం ద్వారా లేదా తెలంగాణ స్టేట్ మాదక ద్రవ్యాల నియంత్రణ విభాగం టోల్ ఫ్రీ నెంబర్ 1908,జాతీయ మాదకద్రవ్యాల నియంత్రణ విభాగం టోల్ ఫ్రీ నెంబర్ 1-844-289-0899 లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దీనివలన మాదకద్రవ్యాల నిరోధాన్ని ఆపడంలో అందరూ తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో గవర్నమెంట్ బాలుర హై స్కూల్ హెడ్మాస్టర్ సిరి నాయక్, అధ్యాపక బృందం, 200 మంది విద్యార్థులు, మహబూబాబాద్ ఉమెన్ సెల్ ఎస్సై ఆనందం,షీ టీం సిబ్బంది రమేష్ ,పార్వతి, సౌభాగ్య,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పరామర్శ



ఇనుగుర్తి, జూన్ 25, మేజర్ న్యూస్ (సూర్య):ఇనుగుర్తి మండలంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను మరియు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఈరోజు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన సట్ల అంజలి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రం చెందిన చాగంటి లక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్న నాగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మునిగంటి కుమార్ తండ్రి మునిగంటి నరసయ్య అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. మీట్య తండ గ్రామపంచాయతీ పంతులు తండా కు చెందిన గుగులోతు రాజు ఇటీవల మహబూబాద్ మండలం ఉత్తర తండా జిపి పరిధిలోని గుర్రాల గుట్ట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఆ రోడ్డు ప్రమాదంలో గాయపడిన భూక్య శ్రీను గుగులోతు హుస్సేన్ గుగులోతు కిషన్ లను పరామర్శించారు. ఆయన వెంట నెల్లికుదురు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి, తొర్రూర్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కసిర బోయిన విజయ్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దెల సుధాకర్, బేతమల చంద్రయ్య, నాయకులు గండు నాగన్న పింగళి శ్రీనివాస్ భూక్య రవి బైరవినాయ గౌడ్ వడపల్లి సందీప్ ఉడత అనిల్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య అందుతుంది... జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న



స్టేషన్ ఘనపూర్, జూన్25,మేజర్ న్యూస్(సూర్య):ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య అందుతుందని జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి బోజన్న అన్నారు.స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల, పామూనూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల అలాగే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని,డివిజన్ కేంద్రంలోనిజిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల పామునూరు ప్రభుత్వ ఉపాధ్యాయుడు కుమారస్వామి తన ముగ్గురు పిల్లలను తను విద్య నేర్పే ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసిన విషయం తెలుసుకొని అతనిని శాలువాతో సత్కరించి అభినందించారు.డీఈవో మాట్లాడుతూ కుమారస్వామి ప్రభుత్వ ఉద్యోగులందరికి ఆదర్శంగా నిలిచారని అన్నారు.తదనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. విద్యార్థినులకు పాఠశాలలో మౌలిక వసతులలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల స్టేషన్ ఘనపూర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందంతో సమావేశం నిర్వహించి గురువులంటే తనకి ఎనలేని గౌరవమని గురువుల వద్ద విద్య నేర్చుకోవడం వల్లనే ఈరోజు తాను ఈ స్థాయిలో ఉన్నానని ఎంత పెద్ద స్థాయిలో ఉన్నాగాని గురువులను ఏనాడు మర్చిపోనని అన్నారు.జిల్లా స్థాయిలో అత్యధిక విద్యార్థుల నమోదును పెంచిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాలలో ఆటలలో, పాటలలో, చదువులలో రాణించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మిసరగండ్ల సంపత్, ప్రధానోపాధ్యాయుడు రఘుపతి, రేణుక, రజిత ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,ఎమ్మార్సీ సిబ్బంది గిరి, సునీత ,లవన్, జ్యోతి ,శ్రీలత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి



భీమదేవరపల్లి, జూన్ 25(మేజర్ న్యూస్ సూర్య):అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ సిద్దిపేట్ జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ మీడియా రంగంలో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న భీమదేవరపల్లి మండలానికి చెందిన జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు. జర్నలిస్టులకు ఇంటి స్థలంతో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింప చేయాలని అన్నారు. సొంత ఇండ్లు లేక, కిరాయిలు చెల్లించలేక కొంతమంది జర్నలిస్టులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# శ్రీపతిపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక..



స్టేషన్ ఘనపూర్, (చిల్పూర్),జూన్ 25,మేజర్ న్యూస్(సూర్య):ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్పీ మండల అధ్యక్షుడు ముత్యాల సంపత్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ నిర్మాణాలలో భాగంగా జనగామ జిల్లా చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామ కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది.ఈ కార్యక్రమంలో చిల్పూరు మండల ఇన్చార్జి చాడ ఏలియా మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణకై 30ఏళ్లుగా జరిగిన పోరాట విశేషాలను వర్గీకరణతో సాధించిన ఫలితాలను వివరించారు.మానవీయకోణంలో అనేక కులాలకు వర్గాల సమస్యలపై పోరాడి సాధించిన విజయాల గురించి వివరించారు.అందులో భాగంగాజులై 7న జరిగే ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన వేడుకగా జరుపుకోవాలని చైతన్యం పరుస్తూ నూతన కమిటీ నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు.అధ్యక్షునిగా గడ్డం అజయ్ మాదిగ,ఉపాధ్యక్షుడు రోడ్డ ఆంజనేయులు,ప్రధానకార్యదర్శి పంగ రవిబాబు,కోశాధికారి మోతే కొమురయ్య,కార్యదర్శి ముక్క బాబు,సభ్యుడు మేక రాకేష్,గౌరవ అధ్యక్షులు మోతె ఉపేందర్,కొలిపాక వెంకటయ్య, తొందూరు భరత్, ఇరుగు బాబు, పంగ రామచందర్ తదితరులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు మారపాక అశోక్ నీరటి రాజు ,మోతే రాజు పాల్గొన్నారు.

# పని బారెడు - వేతనం బెత్తడు



## జీపి ఉద్యోగ కార్మికుల సమ్మె బాట నోటీస్ ను ఎంపీడీవో కార్యాలయంలో అందజేత

## సిఐటియు జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న

దేవరుప్పుల జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య):కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు జనగామ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు మండల అధ్యక్షులు బస్వ వెంకన్న ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే జూలై 9వ తేదీన జరుగు దేశ వ్యాప్త సమ్మెలో పంచాయతీ ఉద్యోగ కార్మికులు పాల్గొంటారని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ నవీన్ కు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 132, 142, 680 జీవోలు, హైకోర్టు టెండర్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర క్యాబినెట్లో పోరాటం చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పనిని 12 గంటలు చేసి, మహిళలు రాత్రిపూట కూడా డ్యూటీలు చేయాలని నిర్ణయం చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. పని బారెడు వేతనం బెత్తడు అన్నట్లుగా మారింది గ్రామపంచాయతీ కార్మికుల పరిస్థితి జనాభా అవసరాలకు అనుగుణంగా గ్రామపంచాయతీల్లో సరిపడా సిబ్బంది లేరని, దీంతో ఉన్న సిబ్బందిపై పనిభారం పడుతోందని, ప్రభుత్వం అరకొర వేతనాలు చెల్లించి వెట్టిచాకిరీ చేయించుకుంటోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగారపు రమేష్ వెంకట్ రెడ్డి ఉప్పలయ్య పరమేశ్వర్ రామచంద్రు ఐలయ్య ఎల్లయ్య పద్మ స్వరూప జయమ్మ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాల మత్తులో పడవద్దు!







ఆత్మకూరు జూన్ 25, మేజర్ న్యూస్ (సూర్య):' విద్యార్థులు మాదకద్రవ్యాల మత్తులో చిక్కుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దని పరకాల ఏసిపి సతీష్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని సెయింట్ థెరీస్సా పాఠశాలలో మాదకద్రవ్యాల డ్రగ్స్ నిర్మూలన పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలైన గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపైన లఘు చిత్రం ద్వారా విద్యార్థులకు అవగాహన కలిగించారు. అనంతరం ఏసిపి సతీష్ బాబు మాట్లాడుతూ ఇటీవల కాలంగా యువత దుర్ వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెడు స్నేహాలు చేయకూడదని డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలు వాడిన, అమ్మిన వాడమని ప్రోత్సహించిన వారి వివరాలను తెలియజేయాలని ఆయన తెలిపారు. తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యార్థి దశలో చక్కటి ప్రణాళిక బద్ధంగా చదువులను కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ విద్యార్థులకు అవసరమని క్రమశిక్షణతోనే విద్యాభ్యాసం జరగాలన్నారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమని విద్యార్థులకు వివరించారు . ఈ కార్యక్రమంలో సీఐ ఆర్ సంతోష్ ,ఎస్సై తిరుపతి ,సెయింట్ థెరిస్సా పాఠశాల ప్రిన్సిపల్ జాయిస్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## పాలకుర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన వరంగల్ సిపి



పాలకుర్తి జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. వారి వెంట జనగాం వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబాటి నర్సయ్య, పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐలు దూలం పవన్ కుమార్,యాకుబ్ హుస్సేన్, పాల్గొన్నారు.

## ఘనంగా రఘువీరా రెడ్డి జన్మదిన వేడుకలు



మరిపెడ,జూన్ 25,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా పెండ్లి రఘువీరా రెడ్డి మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెష్ శ్రేణులకు తన పట్ల ఉన్న అభిమానానికి కట్టుబడి ఉంటానని,పార్టీ కొసం కార్యకర్తల అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెద్దబోయిన ఐలమల్లు,సోమయ్య, నాయకులు షేక్ అఫ్జల్,గండి వీరభద్రం,రవి, రామసహాయం రఘునందన్ రెడ్డి,బోర నవీన్,శరత్,తొట్టి గౌతమ్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కాంప్లెక్స్ బకాయి వసూలు చేయాలి

### - సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



మరిపెడ,జూన్ 25,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల పరిషత్ పరిధిలో ని షాపింగ్ కాంప్లెక్స్ ల 20 షాపులు యజమానులు నెలలు తరబడి కిరాయిలను ప్రభుత్వానికి చెల్లించకుండా భారీ మొత్తంలో బకాయి పెట్టారని,తద్వార ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని అటువంటి షాపులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం ఆయన ఎంపీడీవో విజయకు వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ షాపు యజమానులను కిరాయి చెల్లించని పక్షంలో తక్షణమే ఖాళీ చేయించి ఆ షాపులను మరొక యజమానులకు కేటాయించాలన్నారు.మొండి బకాయలు సుమారు రూ.20లక్షల ల వరకు ఉన్నాయని తక్షణమే అధికారులు స్పందించాలని కోరారు.ఆయన వెంట సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్,పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న, సత్తయ్య, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థలలో గులాబీ జెండా ఎగరవేయాలి





### పాలకుర్తి బి ఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్

పాలకుర్తి జూన్ 25 మేజర్ న్యూస్ (సూర్య)రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలిపె ధ్యేయంగా పనిచేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నగర్ పిలుపునిచ్చారు.మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం పాలకుర్తి మండలం మల్లంపల్లి, బిక్యా నాయక్ తండ, హత్య తండాల గ్రామాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సన్నాహక సమావేశం మల్లంపల్లి,బిక్య నాయక్ తండా, హట్య తండా,గ్రామ పార్టీ అధ్యక్షులు పోశాల వెంకన్న,గుగులోత్ ధర్మ వెంకన్న, మనోహర్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాలకుర్తి మండల బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మల్లంపల్లి గడ్డ పైన గులాబీ జెండా ఎగరడం ఖాయం అన్నారు.ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి పనులే బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు నాంది పలుకుతాయన్నారు.రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్ల వంటి కార్యక్రమాలు స్థానిక సంస్థల స్టంట్ లు అని కాంగ్రెస్ పార్టీని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలు పూర్తిగా విశ్వాసాన్ని కోల్పోయారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లంపల్లి ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్ బానోత్ మహేందర్ నాయక్ మాజీ సర్పంచ్ మహేందర్ నాయక్,మాజీ ఎంపిటిసి లులి వసంత-జిమ్మిలాల్,తాళ్లపల్లి సైదులు,గ్రామ ఇంచార్జ్ లు బీరెల్లి రవివర్మ,వంగల సోమయ్య,ముఖ్య నాయకులు నర్సిరెడ్డి, రాజన్న, పోశాల పవన్ గౌడ్,మున వెంకన్న, జి.మధు అజ్మీరా వెంకన్న, వగల సోమయ్య, రఘుపల్, తాళ్లపల్లి యాకయ్య, సానిక మల్లేష్,మరియు 3 గ్రామాల కార్యదర్శులు మాజీ వార్డు మెంబర్లు, రైతు మాజీ కో-ఆర్డినేటర్లు యూత్, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఉద్యోగికైనా పదవివిరమణ సహజం

### - పాఠశాల ప్రిన్సిపల్ దయాకర్



మరిపెడ,జూన్ 25,మేజర్ న్యూస్(సూర్య):ఏ ఉద్యోగికైనా పదవీ విరమణ సహజమని,తన జీవితాంతం ఓ సంస్థలో పని చేసి,జీవిత చివరి మజిలీలో కుటుంబసభ్యులతో మిగిలిన కాలం గడపడం చాలా అదృష్టమని సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ దయాకర్ అన్నారు.బుధవారం సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో లాబ్ అటెండర్ గా పని చేసి పదవి విరమణ చేసిన ఇస్లావత్ దశరత్ కు ఆయన ఆధ్వర్యంలో సన్మానం చేయటం జరిగింది.ఈ సందర్భంగా సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు దశరత్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ అతడు 21 ఏళ్ల పాటు పాఠశాలకు అందించిన సేవలను కొనియాడారు. 2004లో లాబ్ అటెండర్ గా చేరిన నాటి నుంచి ఏ విధమైన భేషజాలు లేకుండా అందరికి తలలో నాలుకలా మెదులుతూ అందరి మన్ననలు పొందారన్నారు. పాఠశాలలో పచ్చని వాతావరణానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. అనంతరం దశరత్ మాట్లాడుతూ పాఠశాలలో తన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయటం జీవితంలో మరచిపోలేని ఘట్టమని, పాఠశాలలో పని చేసే అవకాశం రావటం చాల అదృష్టంగా భావిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దయాకర్,వైస్ ప్రిన్సిపల్ వి. శ్రీనివాసరావు, వి.వెంకటేశ్వర్లు ,ఉపాధ్యాయ బృందం,కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## నీరుకుళ్ళలో ప్రభుత్వ పాఠశాల పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ



క్రమశిక్షణతో చదివిన వారికే ఉద్యోగాలు వస్తున్నాయి.

నోటు పుస్తకాల దాత నీలం రాజు

ఆత్మకూరు జూన్ 25 ,మేజర్ న్యూస్ (సూర్య):బుధవారం రోజు హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామంలోని జడ్పీ హై స్కూల్ లో విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు నీలం రాజు అందించారు. ఈ సందర్భంగా నీలం రాజు మాట్లాడుతూ మన గ్రామంలోనే ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది పెద్ద పెద్దఉద్యోగాలు సంపాదించారని గుర్తు చేశారు. విద్యార్థులు సరైన క్రమశిక్షణతో చదివి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. నోట్ బుక్స్ అందించిన నీలం రాజుకు విద్యార్థులు ,ఉపాధ్యాయ బృందం, హెడ్మాస్టరు ధన్యవాదాలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొనుగోటి సత్యనారాయణ, కిన్నెర ప్రేమ్ చంద్, దురిశెట్టి రాంబాబు, మానగానీ గోపాల్, ఉడత సురేష్, అర్షం కుమార్ పాల్గొన్నారు.